# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

బుధవారం, 30 అక్టోబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## కేసీఆర్ ఉనికి లేకుండా కేటీఆర్‌ను వాడా!..



**హైదరాబాద్:** కేసీఆర్ ఎక్స్‌పైరీ మెడిసిన్.. ఆయన రాజకీయం ఏడాదిలో ముగుస్తుంది" అంటూ సీఎం రేవంత్‌రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. ప్రజలు కేసీఆర్‌ను మరిచిపోయేలా కేటీఆర్‌ను టార్గెట్ చేశామన్న రేవంత్.. కేసీఆర్ ఉనికి లేకుండా కేటీఆర్‌ను వాడా. త్వరలో కేటీఆర్ ఉనికి లేకుండా హరీష్‌ను వాడతాను. బావను ఎలా హ్యాండిల్ చేయాలో మాకు తెలుసు" అంటూ వ్యాఖ్యానించారు.

## ఇవాళ నాంపల్లి కోర్టులో కేటీఆర్ పరువు నష్టం దావా కేసు విచారణ

**హైదరాబాద్:** మంత్రి కొండా సురేఖపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరువు నష్టం దావా పిటీషన్‌పై ఇవాళ (బుధవారం) నాంపల్లి ప్రత్యేక కోర్టులో విచారణ జరగనుంది. గత విచారణలో కేటీఆర్, దాసోజు శ్రవణ్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసిన కోర్టు.. ఇవాళ మిగిలిన ముగ్గురు సాక్షులు తుల ఉమ, బాల్క సుమన్, సత్యవతి రాథోడ్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేయనుంది. కాగా, తనపై నిరాధారమైన ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ పరువు నష్టం దావా పిటిషన్ దాఖలు చేశారు. గత విచారణ సందర్భంగా తన గురించి కొండా సురేఖ - మిగతా 2వ పేజీలో

# 48 డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఏపీని గతం కంటే రెట్టింపు అభివృద్ధి చేద్దాం..!

## కేంద్రం అన్నివిధాలా సహకరించేందుకు సిద్ధం: కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్




- రాజకీయ గొడవలు పంతాలు పట్టింపులను వదిలిపెట్టండి
- కలిసికట్టుగా పనిచేయండి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చండి.
- ఏపీని పర్యాటకంగా అభివృద్ధి చేసే అవకాశాలు పుష్కలం
- ఆత్మనిర్భర భారత్ తో దేశం స్వయం సమృద్ధి సాధిస్తోంది
- 2028 నాటికి ఆర్థిక ప్రగతిలో 3వ స్థానానికి భారత్
- లక్ష్యసాధన కోసం పాటుపడుతున్న మహనీయుడు మోదీ.
- 10 లక్షల కేంద్ర ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నాం
- ప్రైవేట్, కార్పొరేట్ రంగంలో భారీ ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి.
- వైజాగ్ రోజ్ గార్ మేళా లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు..
- దేశవ్యాప్తంగా 51 వేల మందికి ఉద్యోగ నియామకాలు అందిస్తున్నట్లు వెల్లడి
- వైజాగ్ పరిధిలో 110 మందికి అపాయిట్ మెంట్ లెటర్స్ అందించిన కేంద్ర మంత్రి

**విశాఖపట్నం:** కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ లో డబుల్ ఇంజిన్ పాలన కొనసాగుతున్నందున గతంతో పోలిస్తే ఏపీని రెట్టింపు స్థాయిలో అభివృద్ధి చేసుకునే అవకాశా లున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. రాజకీయాలను, పంతాలు, పట్టింపులను పక్కనపెట్టి అభివృద్ధికి సహకరించాలని, తద్వారా ప్రజల ఆకాంక్షలను నెరవేరుద్దామని పిలుపునిచ్చారు. ఏపీలో అనేక ప్రసిద్ధ ఆలయాలు, పర్యాటక ప్రదేశాలున్నందున పర్యాటక రంగంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు, ఎన్ని విమర్శలొచ్చినా లెక్క చేయకుండా అనుకున్న లక్ష్యాన్ని అధిగమించేలా అహర్నిశలు పనిచేస్తున్న మహనీయుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని కొనియాడారు. మోదీ క్రుషి ఫలితంగా ఆర్థిక ప్రగతిలో భారత్ 5వ స్థానానికి చేరుకుందన్నారు. 2028 నాటికి భారత్ మూడో స్థానానికి చేరుకోవడం తథ్యమన్నారు. మోదీ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు 10 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ

## ఈ పరిశ్రమ ఏర్పాటుతో రతన్ టాటా ఆత్మ సంతోషిస్తుంది..: ప్రధాని



**న్యూఢిల్లీ:** దేశ రక్షణ రంగంలో కీలక ఘట్టం.. ఇకపై దేశీయంగానే సైనిక రవాణా విమానాల తయారీ.. ఎయిర్ బస్ సహకారంతో పరిశ్రమ ఏర్పాటు చేసిన టాటా సన్స్.. గత కొన్ని సంవత్సరాలుగా భారత్ స్వావలంబన కోసం శ్రమిస్తోంది. ముఖ్యంగా, రక్షణ రంగంలో ఇతర దేశాలపై ఆధారపడడాన్ని గణనీయంగా తగ్గించాలన్న కృషితో, ఆయుధాలు, రక్షణ రంగ పరికరాలను దేశీయంగా తయారుచేయడంపై దృష్టి సారించింది. ఈ క్రమంలో దేశ రక్షణ రంగ ఉత్పాదన పరిశ్రమలో నేడు కీలక ఘట్టం చోటుచేసుకుంది. గుజరాత్ లోని వడోదరలో మిలిటరీ రవాణా విమానాల ఉత్పత్తి పరిశ్రమ ప్రారంభమైంది. స్పెయిన్ ప్రధానమంత్రి పెడ్రో శాంచెజ్ తో కలిసి ప్రధాని నరేంద్ర మోదీ ఈ పరిశ్రమను ప్రారంభించారు. ఈ మిలిటరీ కార్గో విమానాల పరిశ్రమను ఎయిర్ బస్ సంస్థ సహకారంతో టాటా సన్స్ సంస్థ నెలకొల్పింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, రతన్ టాటా ఉంటే ఈ కార్యక్రమం చూసి ఎంతో సంతోషించేవారని, ఈ పరిశ్రమ ఏర్పాటుతో రతన్ టాటా ఆత్మ సంతోషిస్తుందని వ్యాఖ్యానించారు. ఈ పరిశ్రమంతో మేకిన్ ఇండియా, మేక్ ఫర్ ద వరల్డ్ కార్యాచరణ మరింత దృఢతరం అవుతుందని పేర్కొన్నారు. ఇక్కడ తయారైన సైనిక రవాణా విమానాలను విదేశాలకు ఎగుమతి చేస్తామని చెప్పారు. భవిష్యత్తులో పౌర విమానాలను కూడా భారత్ లోనే తయారుచేస్తామని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. భారత్ లో రక్షణ రంగ తయారీ వ్యవస్థ సరికొత్త శిఖరాలకు చేరుతోందని హర్షం వ్యక్తం చేశారు. ఈ పరిశ్రమ భారత్–స్పెయిన్ సంబంధాలను బలోపేతం చేస్తుందని, భారత్–స్పెయిన్ భాగస్వామ్యం సరికొత్త దిశగా ముందుకు వెళుతోందని మోదీ అన్నారు. టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ. రెండేళ్లలో తొలి విమానాన్ని సైన్యానికి అందిస్తామని వెల్లడించారు

## ఏం జరిగినా ఆశ్చర్యపోవద్దు

### కార్యకర్తలకు కేటీఆర్ కీలక సూచనలు



**హైదరాబాద్:** రాష్ట్రంలో కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడేంట్, మాజీ మంత్రి కేటీఆర్ పార్టీ కార్యకర్తలకు కీలక సూచనలు చేశారు. రెండు రోజులుగా జరుగుతుంది కేవలం ఆరంభమేనని, రాబోయే రోజుల్లో మరిన్ని కష్టాలు ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉండాలని బీఆర్ఎస్ కార్యకర్తలు సోషల్ మీడియా సభ్యులను ఉద్దేశిస్తూ కేటీఆర్ ట్వీట్ చేశారు. త్వరలో మన పై కేసులు పెట్టడం, తప్పుడు ప్రచారం చేయడం చూస్తాం అని కేటీఆర్ తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ పెయిడ్ సోషల్ మీడియా ట్రోల్స్ మనల్ని టార్గెట్ చేస్తాయి. ఏం జరిగినా ఆశ్చర్యపోవద్దు అని పేర్కొన్నారు. వాటిని మీ దృష్టి మరల్చనివ్వద్దు అని కేటీఆర్ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ఇంటి వద్ద భద్రతలో మార్పులు

**హైదరాబాద్:** సీఎం రేవంత్ రెడ్డి ఇంటి వద్ద భద్రతలో మార్పులు జరిగాయి. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సీఎం ఇంటి వద్ద భద్రతలో భాగంగా ఉన్న బెటాలియన్ పోలీస్ సిబ్బందిని సీఎం సెక్యూరిటీ వింగ్ తొలగించింది. వారి స్థానంలో ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) సిబ్బందితో భద్రతను ఏర్పాటు చేశారు. ఇంటికి మూడు వైపులా ఉన్న 22 మంది టీజీఎస్‌పీ సిబ్బందిని మార్చి ఏఆర్ సిబ్బందితో భద్రత నిర్వహిస్తున్నారు.

## క్యూబా దేశంపై ఆంక్షలను ఎత్తివేయాలి

### కమ్యూనిస్టు నాయకుడు, న్యాయవాది కె.రఘోత్తమ రెడ్డి



**మంథని:** క్యూబా దేశంపై అమెరికా ఆంక్షలు ఎత్తివేయాలని కమ్యూనిస్టు నాయకుడు, ప్రముఖ న్యాయవాది కె.రఘోత్తమ రెడ్డి అన్నారు. క్యూబా దేశంపై అమెరికా ఆంక్షలు ఎత్తివేయాలని సిఐటియు అఖిలభారత కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం మంథని అంబేద్కర్ చౌరస్తాలో ఫ్లకార్డులతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టు నాయకుడు, ప్రముఖ న్యాయవాది కె.రఘోత్తమ రెడ్డి మాట్లాడుతూ క్యూబా పై అమెరికా అనేక సంవత్సరాలుగా నిర్బంధాన్ని, ఆంక్షలను విధిస్తూ ఆర్థికంగా, వాణిజ్యపరంగా క్యూబా దేశాన్ని దెబ్బతీస్తుందని, దీనివలన క్యూబా ప్రజానీకం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ తరుణంలో ప్రపంచవ్యాప్తంగా క్యూబాకు సంఘీభావంగా ప్రతి ఒక్కరు నిలబడాలని కోరారు. ఐక్యరాజ్యసమితి సమావేశాలు జరుగుతున్న తరుణంలో క్యూబా పై అమెరికా సామ్రాజ్యవాదం విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని ఐక్యరాజ్యసమితిలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. - 2వ పేజీలో

## ఆగమాగం.. నాగం...


**మహబూబ్ నగర్, అక్టోబరు 29:** నాగం జనార్దన్ రెడ్డి తెలుగు రెండు రాష్ట్రాల్లో ఈ పేరు తెలియని వారు ఉండరు. నాగర్ కర్నూల్ నియోజకవర్గం అంటే నాగం.. నాగం అంటే నాగర్ కర్నూల్ అన్న రేంజ్లో రాజకీయాల్లో చక్రం తిప్పారాయన. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో తిరుగులేని నేతగా ఎదిగిన ఆయన తన రాజకీయ భవిష్యత్తును తానే నాశనం చేసుకున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. హితులు సన్నిహితులు చెప్పిన మాటలు పెడ చెవిన పెట్టి రాజకీయంగా ఆత్మహత్యకు పాల్పడ్డారని అటు రాజకీయవర్గాల్లోనూ, నాగర్‌కర్నూల్ వాసుల్లోనూ చర్చ జరుగుతుంది.అసెంబ్లీ టైగర్‌గా పేరు ఉన్న నాగం జనార్దన్ రెడ్డి సుదీర్ఘకాలం పాటు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యేగా , మంత్రిగా పనిచేశారు . పార్టీలో చంద్రబాబునాయుడు ఆయనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహించారు. 2009లో గెలిచిన నాగం తెలంగాణ ఉద్యమ సమయంలో ఉస్మానియా క్యాంపస్ లో దాడి తర్వాత సెంటిమెంట్ పేరుతో టిడిపి అధినేతతో విభేదించి పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసారు. తన రాజీనామా ఆమోదం కోసం అసెంబ్లీలో బైఠాయించిన మొండిఘటం నాగం జనార్దన్ రెడ్డి.ఆ తర్వాత తెలంగాణా నగారా అని సొంత పార్టీ స్థాపించి తెలంగాణా రాష్ట్రం కోసం బలిదానాలు వద్దు కోట్లాడి తెచ్చుకుందామంటూ భరోసా యాత్ర నిర్వహించారు. తిరిగి 2011 నాగర్ కర్నూల్ ఉప ఎన్నికల్లో స్వతంత్రుడిగా పోటీ చేసి గెలుపొందారు. ఆ తర్వాత నాగం జనార్దన్ రెడ్డి బిజెపిలో చేరారు. రాష్ట్రం ఏర్పాటు తర్వాత కేసీఆర్‌పై ఒంటరి పోరాటం చేస్తూ.. గులాబి పార్టీ ప్రభుత్వంలో అక్రమాలు జరుగుతున్నాయని కోర్టులో కేసులు వేశారు. బిజెపిలో కొనసాగుతున్నప్పుడు 2014 ఎన్నికల్లో మహబూబ్ నగర్ ఎంపిగా ఆయనకు,



నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆయన కుమారుడు డాక్టర్ శశిధర్ రెడ్డికి టికెట్టు ఇచ్చారు. అయితే తండ్రి కొడుకులు ఇద్దరు పరాజయం పాలయ్యారు. ఆ ఓటములు ఒకరకంగా ఆయన రాజకీయ జీవితాన్ని అదః పాతాళానికి తొక్కేశాయనే చెప్పాలి.నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో అప్పటికే నాగం,కూచకుళ్ల మధ్య పచ్చగడ్డి వేస్తే బగ్గుమనేలా రాజకీయపోరు కొనసాగుతుంది. నియోజకవర్గంలో పట్టు సాధించేందుకు ఒకరిపై ఒకరు రాజకీయ వ్యూహాలు రచించుకున్నారు. అప్పటికే బీఆర్ఎస్ పార్టీలో చేరి ఎమ్మెల్యేగా టికెట్ తెచ్చుకున్న మర్రి జనార్దన్ రెడ్డి ఈ అవకాశాన్ని తనకు అనుకూలంగా మార్చుకున్నారు. పిట్ట పోరు పిల్లి తీర్చినట్టు తీర్చినట్టు నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో ఇద్దరిని ఓడించి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఎమ్మెల్యేగా గెలిచిన మర్రి జనార్ధన్ రెడ్డి నియోజకవర్గంలో తిరుగులేని నాయకుడిగా ఎదిగారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మర్రిని ఎదుర్కొనేందుకు బద్ద శత్రువులైన నాగం, కూచకుళ్లలు కలిసికట్టుగా వ్యవహరించి మంచి ఫలితాలను సాదించారు. ఆ తర్వాత బిజెపిలో పొసగక రాజీనామా చేసిన నాగం ఎలాగైనా ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలుపొంది గౌరవ ప్రదమైన రిటైర్మెంట్ తీసుకుంటానని పలుసార్లు ప్రెస్‌మీట్లలో చెపుతూ వచ్చారు.2018 అసెంబ్లీ ఎన్నికల వేళ నాగం కాంగ్రెస్ పార్టీలో చేరి - మిగతా 2వ పేజీలో

## ఏఏ పార్టీలకు అనుమతులు తీసుకోవాలి

**హైదరాబాద్, అక్టోబరు 29:** జన్వాడా ఫాంహౌజ్ కేసుతో తెలుగు రాష్ట్ర రాజకీయాల్లోనే సంచలనంగా మారుతోంది. ఎలాంటి అనుమతులు లేకుండా పార్టీలు చేసుకోవడమే కాకుండా పార్టీలో విదేశీ లిక్కర్, డ్రగ్స్ వాడినట్టు కూడా పోలీసులు ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేశారు. ఇందులో ప్రముఖల బంధువుల పేర్లను కూడా ప్రస్తావించారు. ఈ కేసులో ఓవైపు విచారణ సాగుతుంటే... మరోవైపు రాజకీయ విమర్శలు కూడా కొనసాగుతున్నాయి. ఈ కేసులో ఏం జరిగిందనే విషయాన్ని పక్కన పెడితే ఇప్పుడు పార్టీకి అనుమతి తీసుకోలేదని చెప్పడంతో చాలా మందికి కొత్త సందేహం వచ్చింది. జీహెచ్ఎంసీ పరిధిలో పార్టీలు చేసుకుంటే కచ్చితంగా అనుమతి తీసుకోవాల్సిందేనా అంటూ ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. అధికారులు మాత్రం అవును అనే సమాధానం చెబుతున్నారు.గ్రేటర్ హైదరాబాద్




పరిధిలో లిక్కర్‌తో పార్టీ చేసుకుంటే కచ్చితంగా అధికారుల నుంచి అనుమతి తీసుకోవాల్సిందే. పార్టీ ఎక్కడైనా సరే అధికారులు అనుమతి లేకుండా లిక్కర్ పెట్టడానికి లేదు. హోటళ్లు, రెస్టారెంట్లు, నివాసాల వద్ద జరిగే ప్రైవేట్ పార్టీల్లో భారీగా మద్యం సరఫరా చేసేందుకు లైసెన్స్ తప్పనిసరి. ఇంట్లో జరిగే పార్టీలకు - మిగతా 2వ పేజీలో



## పత్తి కొనుగోలు ప్రారంభించిన మంత్రి

**హుస్నాబాద్:** పోతారం ఎస్ లోని ఆర్ కే జిన్నింగ్ మిల్లు మీర్జాపూర్ రోడ్డు పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి,అధికారులు పార్టీ ముఖ్య నేతలు. పాల్గొన్నారు.. మంత్రి మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలోని కాటన్ జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తరఫున ఇక్కడ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభమైంది. కాటన్ కార్పొరేషన్ కేంద్ర ప్రభుత్వం నిర్దేశనలో కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ పర్యవేక్షణ లో దేశ వ్యాప్తంగా కాటన్ కొనుగోలు చేస్తున్నారు. పత్తి మద్దతు ధర పత్తి కొనుగోలు కేంద్రాలు కేంద్ర ప్రభుత్వం పర్యవేక్షణలో ఉంటాయి. మౌలిక వసతుల కల్పన అడ్మినిస్ట్రేషన్ సహకారం రాష్ట్ర ప్రభుత్వం - మిగతా 2వ పేజీలో



## జీవన్ రెడ్డికి పెరుగుతున్న మద్దతు

**కరీంనగర్, అక్టోబరు 29, (వాయిస్ టుడే):** తెలంగాణలో అధికార పార్టీ కాంగ్రెస్‌లో అసంతృప్తి స్వరాలు రాజుకుం టున్నాయి. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులను ప్రభుత్వం, పార్టీ పెద్దలు ప్రోత్సహించేలా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆరోపిస్తూ, ఫిరాయింపుల వల్లే పార్టీ ముఖ్య అనుచరుడిని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేస్తు పార్టీ అధిష్టానానికి మూడు పేజీల లేఖ రాశారు.జీవన్ రెడ్డి ఆవేదనకు క్రమంగా మద్దతు పెరుగుతుంది. మొన్న జగ్గా రెడ్డి, నిన్న మధుయాష్కి జీవన్ రెడ్డి ఆవేదనను సమర్థిస్తూ పార్టీ ఫిరాయింపులను వ్యతిరేకించారు. తాజాగా జగిత్యాల లో జీవన్ రెడ్డిని కలిసిన మంత్రి - మిగతా 2వ పేజీలో

# ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకంను అర్హులకు అందాలి

## అర్హులకు అందేలా అధికారులుగా మనం కృషి చేద్దాం

### జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

రంగారెడ్డిజిల్లా/ఇబ్రహీంపట్నం: అక్టోబర్ 29 (వాయిస్ టుడే) మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయంలో ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహించే సూపరిటెండెంట్లకు, ఎన్యూమినేటర్లకు శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఆర్డీఓలు, తాసీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, మండల అభివృద్ధి అధికారులు, జిల్లా ప్రణాళిక అధికారులతో ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో కలెక్టర్ ముందుగా నూతనంగా ఈ జిల్లాకు కలెక్టర్ గా రావడం సంతోషం అన్నారు. జిల్లాలో విధులు నిర్వహించడానికి అవకాశం రావడం, ఈ అవకాశాన్ని నిర్వర్యం చేయకుండా ఇంకా బాధ్యతగా చేయడానికి ప్రత్యేకంగా రాష్ట్ర రాజధానికి అనుకోని ఉన్న మన జిల్లాకు అధికారిగా రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అదే తరుణంలో జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తన బాధ్యతను నిర్వీర్యం చేయకుండా బాధ్యతతో ఉద్యోగం నిర్వహిస్తే ప్రభుత్వంలో వారు పై స్థాయి ఉద్యోగులుగా ఎదుగుతారన్నారు. మన జిల్లాలో ప్రభుత్వం నుండి అమలు చేస్తున్న ప్రతి పథకంను గ్రామం నుండి పట్టణం వరకు ప్రతి స్థాయి పౌరులకు అందేలా కార్యచరణ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఉద్యోగి జిల్లా ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా వారి బాధ్యతను గుర్తు చేసుకుంటూ ప్రతి పౌరుడికి సేవకులమై సేవలందించాలన్నారు. ప్రైవేటు ఉద్యోగంలో ఆర్థికంగా ఎంత ఎదిగిన ఒకనొకస్థాయిలో చేసే తప్పులతో ఉద్యోగాల నుండి తొలగి రోడ్డున పడే వ్యవస్థలోకి వెళ్ళిపోతాం అన్నారు. అయితే ప్రభుత్వ ఉద్యోగిగా మనకు అందిన అవకాశాన్ని అందిపుచ్చుకోవడంలో ఎలాంటి తప్పులు దొర్లకుండా, ఉద్యోగిగా ఏమరపాటుతో, నిర్లక్ష దోరణిలో ఉంటే వారికి



ప్రభుత్వం నుండి తీసుకోవాల్సిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రతి ఉద్యోగి తనతోటి ఉద్యోగులతో కలిసి మెలిసి విధులు నిర్వహిస్తూ, జిల్లాలో 100 శాతం టీమ్ వర్క్ తో జిల్లాను అభివృద్ధి చేసే దిశగా తోడ్పడాలని గ్రామ స్థాయి అధికారి నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు శ్రద్దగా పని చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి జిల్లాకు ఎలాంటి నిందలు తలపెట్టకుండా బాధ్యతయుతంగా అందరం కలిసి కట్టుగా ఉండాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి నాణ్యతగల, నిజాయితీగల అధికారిగా జిల్లాలో మెలగాలన్నారు. కలెక్టర్ తన ఉద్దేశంలో జిల్లా ఇప్పడికే పని చేస్తున్న అధికారులందరూ బాధ్యతగా విధులు నిర్వహించినందువల్లనే రాష్ట్ర రాజదాని అనుసందనాల్లో విధులు నిర్వహిస్తున్నామని మరో మారు గుర్తు చేశారు.

అనంతరం కలెక్టర్ ట్రైనింగ్ లో పాల్గొన్న ఎన్యూమినేటర్, ఎంపిడిఓ, మున్సిపల్ కమీషనర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, కుల అంశాలపై సర్వేకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర సర్వే నవంబర్ లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సర్వే కోసం ఎమ్యూనేటర్లు, ఎమ్యూనేటర్ల బ్లాక్, హౌస్ లిస్టింగ్ ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. మండలం వారీగా ఎం.పి.డి.ఓ లు,తహసీల్దార్లు ఎమ్యూనేటర్ల ఎంపికను శ్రద్ధతో జరిపి, వారి వివరాలను బ్లాక్ వారీగా అందజేయాలని ఆదేశించారు. మున్సిపల్ పరిధిలో అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్లకు ఆదేశించారు. రెవెన్యూ గ్రామాలు, గ్రామ పంచాయతీలలో విలీనం కావడంలో ఎదురవుతున్న సమస్యల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. డిజిటలైజేషన్ కోసం డేటా ఎంట్రీ ఆపరేటర్లను కూడా ఏర్పాటు చేయాలన్నారు. సర్వే నిర్వహణ కోసం ఎమ్యూనేటర్లకు సంబంధించిన ప్రత్యేక శిక్షణను ట్రేనర్స్ ఆఫ్ ట్రేనర్స్ ద్వారా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సర్వే పనిని వేగంగా మరియు విజయవంతంగా పూర్తి చేయడానికి అత్యుత్తమ ఎమ్యూనేటర్లను ఎంపిక చేయాలని, అవసరమైతే అదనంగా 10 శాతం ఎమ్యూనేటర్లు కూడా సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రతి తహసీల్దార్, ఎం.పి.డి.ఓ దగ్గర గ్రామ పంచాయతీలు, మునిసిపాలిటీల నివాస స్థలాల మ్యాప్‌లు, హౌస్ లిస్టింగ్ ఫార్మాట్, 56 ప్రశ్నల ఫార్మాట్, సర్వే పూర్తి అయిన ఇంటిపై అతికించు స్టిక్కర్ అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఈ సర్వే అన్ని ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తుందని, ఎటువంటి తప్పులు లేకుండా, ఎంత త్వరగా సాధ్యమైతే అంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మండలం వారీగా ఎంత జనాభా ఉంది, ఎంత మంది ఎన్యూమరేటర్లు, ఎంత మంది సూపర్ వైజర్ లు, మున్సిపల్ పరిధిలో ఎన్ని వార్డులు ఉన్నవి, ప్రస్తుతం వార్డు వారిగా ఎలా చేస్తున్నారని, మున్సిపల్ కమీషనర్ లు, ఏంపిడిఓలను పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాధమిక డేటాను ఈ నెల 30వ తారీఖు వరకు అందించాలని అన్నారు. అనంతరం పూర్తి స్థాయిలో డేటాను కనీసంగా నవంబర్ 1వ తేదీలోపు అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ లు పి పి టి ద్వారా సర్వే ఏవిధంగా చేయాలన్నది అందరికి అవగాహనా కల్పించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సంగీత, జిల్లా ప్రణాళిక అధికారి పి.సౌమ్య, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎం.పి.డి.ఓ లు,తదితరులు పాల్గొన్నారు.



## ధర్మ సమాజ్ పార్టీ మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

### పార్టీ ప్లీనరీ కరపత్రాల ఆవిష్కరన

### పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

### పార్టీ రాష్ట్ర నాయకులు తులసిగారి రవీందర్

ఇబ్రహీంపట్నం: అక్టోబర్ 29 (వాయిస్ టుడే) ధర్మసమాజ్ పార్టీ తలపెట్టిన కార్యకర్తల పార్టీ ప్లీనరీ మహా సమ్మేళన కార్యక్రమాని విజయవంతం చేయాలని పార్టీ రాష్ట్ర నాయకులు తులసిగారి రవీందర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం ఆదిభట్లలో నవంబర్ 3న నిర్వహిస్తున్న సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు తులసిగారి రవీందర్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం మంగళవారం ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, కార్యకర్తల మహా సమ్మేళన ధర్మ సమాజ్ పార్టీ ప్లీనరీ కరపత్రాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ... అగ్రవర్ణ భూస్వామ్య రాజకీయ వ్యవస్థ పై యుద్ధం చేయడానికి ఆత్మగౌరవం, అధికారం కోసం ధర్మసమాజ్ పార్టీని డాక్టర్ విశారదన్ మహరాజ్ స్థాపించడం జరిగిందన్నారు. బీసీ, ఎస్సీ ఎస్టీ శ్రామిక ప్రజల రక్తంతో తడిసిన ఈ తెలంగాణ భూమిని ఆ ప్రజలే పరిపాలించాలని, అందుకే ధర్మ సమాజ్ పార్టీ రాజకీయ యుద్ధం చేస్తుందన్నారు. వందల సంవత్సరాలుగా అణగారిన వర్గాల ప్రజల్ని ఏవిధంగా వాడుకొని పీడించారో మళ్ళీ భారత రాజ్యాంగం వచ్చాక కూడా అదే దోపిడీ జరుగుతుందని ఆరోపించారు. ఈ అగ్రవర్ణ పాలక వర్గాల దోపిడిని ధ్వంసం చేసి, ఈ అగ్రకుల రాజకీయ పార్టీలపై నిరంతరం పోరాటం చేయాల్సిందేనని అందుకు తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు సిద్ధం కావాలని కోరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ పేదల రాజ్యాన్ని నిర్మించడానికి పార్టీ నిర్మాణం సమీక్ష భవిష్యత్ కార్యాచరణ కోసం ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళనాన్ని రంగారెడ్డి జిల్లాలోని, ఇబ్రహీంపట్నం మండలం, ఆదిభట్లలో కెబిఆర్ కాన్షిరాం ప్రాంగణంలో నవంబర్ 3న నిర్వహిస్తున్న మహా సమ్మేళనానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమానులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ అమరేందర్, జిల్లా కో-కన్వీనర్ నాగార్జున, పి.శేఖర్, జిల్లా నాయకులు భవాని శేఖర్, నాయకులు గజ్జల భాస్కర్, జోగు శ్రీకాంత్, ప్రదీప్, లింగస్వామి, మహిపాల్, రంజిత్, శ్రావణ్, భరత్, వంశీ, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు...

## భూ నకిలీ పత్రాలతో 50 కోట్ల బ్యాంకు లోన్?

### పరిశీలనకు తాసిల్దార్ కార్యాలయానికి పత్రాలు

### అవి నకిలీ భూ పత్రాలుగా తేల్చిన తహసిల్దార్

### ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

### పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు



ఇబ్రహీంపట్నం: అక్టోబర్ 29 (వాయిస్ టుడే) స్థిరాస్తి వ్యాపార సంస్థకు చెందిన కొందరు అక్రమార్కులు నకిలీ పత్రాలు సృష్టించారని పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇబ్రహీంపట్నం మండలం తహసీల్దార్ సునీత. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ గ్రామంలో సర్వే నంబరు131 నుంచి 166 వరకు గల భూమికి చెందిన, భూ పత్రాలను ఇబ్రహీంపట్నం తహసీల్దార్ ఆఫీస్ నుంచి జారీ చేసినట్లు కొందరు కేటుగాళ్లు చేతివాటం చూపించి నకిలీవి సృష్టించారు. బ్యాంకులోను కోసం నకిలీ పత్రాలు తయారు చేసిన స్థిరాస్తి వ్యాపారులపై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో తహసీల్దార్ పిర్యాదు చేయడంతో, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాము తెలిపారు. ఇబ్రహీంపట్నం డిప్యూటీ తహసీల్దార్ సంతకం చేసినట్లు, వసుంధర ఇంటిగ్రేటెడ్ శాటిలైట్ టౌన్ షిప్, రిసార్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ అనే సంస్థ రూ.50 కోట్ల రుణం కోసం ముంబయిలోని ది సిండికేట్ ఫైనాన్స్ బ్యాంకును సంప్రదించారు. నిర్ధారణ కోసం అక్కడి బ్యాంకు సిబ్బంది ఎమ్మార్వో కార్యాలయానికి పత్రాలను పంపించగా.. వాటిని పరిశీలించిన తహసీల్దార్ సునీత అవి నకిలీవి అని తేల్చారు. తాము ఎలాంటి అనుమతి పత్రాలు ఇవ్వకుండా ఇలా నకిలీ డాక్యుమెంట్లు సృష్టించిన ఆ సంస్థ ప్రతినిధులు రావి చక్రధర్, రావి శ్రీనివాస్ రావు తదితరులపై తహసీల్దార్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు పలు సెక్షన కింద వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



## నిరుపేదల ఆరోగ్య పెన్నిధి - ముఖ్యమంత్రి సహాయ నిధి

### శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 29(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజక వర్గం కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లో నివాసం ఉంటున్న పోల మనస్విని తండ్రి శంకర్( 20 ) ఆర్థరైటిస్ తో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఆమె తండ్రి శంకర్ కూకట్ పల్లి గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయంలో సంప్రదించగా శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిది కి దరఖాస్తు చేసుకోగా రూ.2,50 లక్షల 50 వేలు రూపాయల మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో ఎల్ఓసి పత్రాలను హశేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ మరియు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు చేతుల మీదుగా మనస్విని తల్లిదండ్రులు శకుంతల, శంకర్ లకు అందజేశారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జగదీశ్వర్ గౌడ్లకు వెంకటేశ్వరావులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఉప్పల్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఉప్పల్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్ 17 బాలబాలికల కబడ్డీ పోటీలు, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక మంగళవారం ప్రారంభమయ్యాయి. కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ వెంకటేశ్వర్లు ,పద్మావతి ,బాకారం లక్ష్మణ్ ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,బాకారం అరుణ్ ,బజార్ నవీన్ గౌడ్ ,ప్రేమ్ ,జీవన్ ,వంశీ పాల్గొన్నారు.



## కామాక్షి పురం లో కాలనీ సమస్యలపై పర్యటించిన రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు కామాక్షి పురం లో వివిధ సమస్యలపై ముఖ్యంగా యుజీడి లైన్ రైన్ వాటర్ లైన్ కు సంబంధించిన సమస్యలపై కాలనీలో అధికారులతో కలిసి పర్యటించారు. కాలనీలో ఉన్న సమస్యలను అధికారులకు తెలియజేసి ఈ యొక్క సమస్యలను త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా అధికారులకు సూచించారు. వాటర్ డిపార్ట్మెంట్ ఎఇ రవీందర్, డి ఈ నాగమణి, మేనేజర్ కిషన్, సూపర్వైజర్ మహేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కార్పొరేటర్ కి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కాలనీ సీనియర్ చింతోజు శ్రీనివాస చారి, కాలనీ అధ్యక్షులు దుర్గేష్, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు, తమ్మలి రవి, పలుగుల అంజయ్య పటేల్, అడ్వకేట్ నరసింహ, శంకర్ రెడ్డి, కల్మకల్ల లింగం, ఫోటో రవి, లక్ష్మణ్, వెంకటేష్, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్‌లో అవగాహన కార్యక్రమం

హైదారాబాద్:- అక్టోబర్ 29బీ( వాయిస్ టూ డే) ఆరోగ్య పరిరక్షణలో పురోగతి ఉన్నప్పటికీ, బాగా చదువుకున్న వారు మరియు సంపన్న వర్గాల్లో కూడా గుండె సంబంధ సంఘటనలతో పోలిస్తే బ్రెయిన్ స్ట్రోక్ గురించి అవగాహన పరిమితం గానే ఉంది. చాలామంది రోగులు స్ట్రోక్ లక్షణాలను పట్టించుకోకపోవడం, విస్మరించడం కారణంగా చాలా ఆలస్యంగా ఆసుపత్రులకు చేరు కుంటున్నారు. వరల్డ్ స్ట్రోక్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ బేగంపేటలో స్ట్రోక్ లక్షణాలను గుర్తించడం మరియు సకాలంలో వైద్య సేవలు ఎలా తీసుకోవాలనే ప్రాముఖ్యతను తెలియజేస్తూ మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. హాస్పిటల్ సీనియర్ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ సిహెచ్ గోపాల్, డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ నివేదిత సాయి చంద్ర ల ఆధ్వర్యంలో స్ట్రోక్ లక్షణాలు ఎలా ఉంటాయి, ఎలా గుర్తించాలి, ఎంత త్వరగా వైద్య సేవలు అందించాలనే విషయాలపై అవగాహన కల్పించడంతోపాటు స్ట్రోక్ తో బాధపడుతూ చికిత్స అనంతరం కోలుకున్న పేషంట్ కు



అందించిన చికిత్సలను ఈ సందర్భంగా తెలియజేశారు.

నిర్ధారణ కంటే నివారణ చాలా ముఖ్యమని ఈ సందర్భంగా వైద్యులు తెలిపారు. రోజువారి వ్యాయామం, జీవనశైలిలో మార్పుల ద్వారా బ్రెయిన్ స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని ఈ సందర్భంగా తెలిపారు. బ్రెయిన్ స్ట్రోక్ లక్షణాలను గుర్తిస్తే బి ఫాస్ట్ (BE FAST) అమలు చేయాలని సూచించారు. B - బ్యాలెన్స్ తప్పడం, E- ఆకస్మిక దృష్టిలోపం, F - ముఖం ఒక వైపు వంగిపోవడం, A- చేతులు బలహీన పడడం, S- మాట్లాడడంలో ఇబ్బంది, T- వెంటనే స్పందించడం.

స్ట్రోక్ చికిత్సలో ప్రతి నిమిషం చాలా ముఖ్యమైనది, ప్రతి నిమిషానికి మెదడులో మిలియన్ల కొద్ది నరాలు దెబ్బ తినడం, జ్ఞాపక శక్తిని, పనితీరు శాశ్వతంగా కోల్పోయేలా చేస్తుంది. సరైన చికిత్స కోసం 24/7 అత్యవసర సేవలు, ఏం ఆర్ ఐ / సి టి స్కాన్, ఐసీయూ సేవలతోపాటు న్యూరాలజిస్ట్, న్యూరో సర్జన్, సపోర్ట్ సిబ్బంది సిద్ధంగా ఉన్న ఆసుపత్రికి తీసుకువెళ్లాలి. యాంజియోగ్రఫీ, క్లాత్ రిట్రైవల్ తో సహా ఆధునిక చికిత్సల ఎంపికలు కలిగిన క్యాత్ ల్యాబ్, న్యూరో ఇంటర్వెన్షనల్ నైపుణ్యంతో కూడిన ప్రత్యేక స్ట్రోక్ సెంటర్ అందుబాటులో ఉండాలని తెలిపారు. స్ట్రోక్ ను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే గోల్డెన్ అవర్ లో రోగిని హాస్పిటల్కు తీసుకురావాలని తెలిపారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
బుధవారం, 30 అక్టోబరు 2024

# రాష్ట్రంలో డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే భాద్యత ప్రజా ప్రభుత్వానిది

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి : అక్టోబర్ 29(వాయిస్ టుడే) నగర శివారులోని జన్వాడ ఫామ్ హౌస్ పై మాజీ ఐటీశాఖ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, లింగం యాదవ్, గజ్జి భాస్కర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కేటీఆర్ వారి ఎమ్మెల్యేలు జన్వాడ ఫామ్ హౌస్ లో దీపావళి పండుగ జరిగితే రెయిడ్ చేసారని ధర్నా చేశారు. వారేమో గృహ ప్రవేశం అంటున్నారు, ఈ రెండింటిలో ఏది నిజమని వారు ప్రశ్నించారు. ఫ్యామిలీ పార్టీలో క్యాసినో కేసినో కాయిన్స్ ఉండొచ్చా, డ్రగ్స్ వాడొచ్చా అని ప్రశ్నించారు. గతంలో డ్రగ్స్ ఆరోపణ మీద వచ్చినప్పుడు ఈ రాష్ట్రాన్ని, ఈ హైదరాబాద్ నగరాన్ని డ్రగ్స్ మాఫియా పట్టి పీడిస్తోందని, డ్రగ్స్ మాఫియాతో కుమ్మక్కై అప్పుడొక విచారణ కమిటీ వేసి అనేక మంది సినీ తారల్ని, సినిమా హీరోలని బెదిరించి, కమిటీ రిపోర్ట్స్ రాకుండా చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. కుటుంబంతో పార్టీ జరిగి ఉంటే డ్రగ్స్ టెస్ట్ లో పాజిటివ్ ఎందుకు వస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం డ్రగ్స్ ను నియంత్రిస్తుంటే కేటిఆర్ అండ్ టీమ్ దారుణాలకు పాల్పడుతుందని ఆరోపించారు. తెలంగాణను డ్రగ్స్ స్టేట్ గా చేసేందుకు బీఆర్ఎస్ కుట్ర పన్నిందని ఆరోపించారు. ఫామ్ హౌస్ సోదాలో దొరికిన కేటిఆర్ బావమరిదిని, ఇతర వ్యక్తులను విచారణ చేయాలని కోరారు. తాగి దొరికిన కేసులో బుకాయించి మాట్లాడితే తప్పు ఒప్పు అకుంటే పొరపాటని అన్నారు. కేటిఆర్ ఫార్మ్ హౌస్ లో అసాంఘిక కార్యక్రమాలు జరగడం చూసి తెలంగాణ సమాజం సిగ్గుపడుతోందని అన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు. గతంలో ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలోకి వెళ్ళినపుడు మీరు రాజీనామా చేశారా అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో ఎమ్మెల్యేలను పార్టీలు మార్పించిన ఘనత మీది కాదా అని అన్నారు.



# సాయి నగర్‌లో అత్యంత వైభవ ఉపేతంగా విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు

### ఘనంగా స్వామివారి ఊరేగింపులో భక్త జన సందోహం....

### ఆలయ చైర్మన్ అంబంటి సునీల్ కుమార్

కూకట్‌పల్లి, అక్టోబర్ 29(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ లోని సాయినగర్ లోగల సాయి నాగేంద్రుని ఆలయ చైర్మన్ అంబంటి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ధన్వాంతరి స్వామి విగ్రహ ప్రతిష్ట మంగళవారం ఘనంగా అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్టాలలో చాలా అరుదుగా స్వామి వారి ఆలయాలు ఉన్నాయని, ఈ ధన్వాంతరి స్వామి విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలను గత 27 నుండి మూడు రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆఖరి రోజున స్వామి వారి కళ్యాణం, అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. ఈ విగ్రహ ప్రతిష్టాపనకు సహకరించిన దాతలకు మరియు ఆలయ కమిటీ సభ్యులకు కళ్యాణానికి వచ్చిన అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సాయంత్రం ఆలయ చుట్టు పరిసరావ పుర వీధుల గుండా స్వామి వారిని ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి నగర్, కళ్యాణి నగర్, రాజుకాలనీ ప్రజలు పాల్గొని విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలను కనులారా తిలకించారు.



# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మర్రి నిరంజన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం: అక్టోబర్ 29 (వాయిస్ టుడే) ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని రాందాస్ పల్లి గ్రామంలోని 3వ వార్డులో బస్ స్టాప్ నుంచి అంగన్వాడీ కేంద్రం వరకు 15 లక్షలతో సీసీ రోడ్డు పనులను ఆదిభట్ల మున్సిపాలిటీ ఛైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ఈరోజు ప్రారంభించారు. ఆదిభట్ల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ కామండ్ల యాదగిరి, కౌన్సిలర్ కంతి సంధ్య తదితరులు ఉన్నారు.

# నేషనల్‌లో సత్తా చాటిన తెలంగాణ క్రీడాకారిణి రత్నిక



సికింద్రాబాద్, అక్టోబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అక్టోబర్ 26, 27 తేదీలో ఢిల్లీలో ఖేలో ఇండియా ఉమెన్స్ లీగ్ ట్రాక్ నేషనల్ పోటీలు జరిగాయి. తెలంగాణ నుండి రత్నిక పోటీల్లో పాల్గొని జాతీయస్థాయిలో బ్రౌన్సు మెడల్ సాధించింది. సైక్లింగ్ ట్రాక్ పోటీల్లో జాతీయస్థాయిలో తెలంగాణ నుండి అడుగుపెట్టిన మొట్టమొదటి మహిళా క్రీడాకారిణి కావడం విశేషం. ఈ సందర్భంగా రత్మిక స్కూల్ మేట్స్ పేరెంట్స్ బంధువులు సంతోషం వ్యక్తం చేశారు.

# వీర్ సావర్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

### నిరుద్యోగులకు స్కిల్ ఇండియాలో నైపుణ్యాలు

### మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్



కూకట్ పల్లిబీ అక్టోబర్ 29(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట మ్యాజిక్ బస్సు ఫౌండేషన్ మరియు వీర్ సావర్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం మూసాపేట్ వార్డ్ కార్యాలయంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకూ సరైన అవకాశాన్ని కల్పించే దిశగా ఈ జాబ్ మేళాని నిర్వహించడం సంతోషం ఉందన్నారు. ప్రపంచ దేశాలతో పోల్చుతే అత్యంత ఎక్కువ మంది యువకులు కలిగిన దేశం భారతదేశమని, కానీ యువతలో నైపుణ్యా%శీ% లోపించకుండా ఉండేందుకే భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్కిల్ ఇండియా ఏర్పాటు చేశారన్నారు, ప్రతి ఒక్కరిలో ఏదో ఒక స్కిల్ ఉంటేనే మనం సక్సెస్ అవుతామని, ఆ దిశగా యువకులంతా ఆలోచన చేయాలని వారు నిర్దేశం చేశారు. కొన్ని సందర్భాలలో మన%శీ% చదువుకున్న చదువుకు సరిపడా ఉద్యోగాలు లేనప్పటికీ ప్రస్తుతానికి మీకు ఏ ఉద్యోగం దొరికితే ఆ ఉద్యోగంలో చేరి మీ కుటుంబానికి భారం కాకుండా మీ వ్యక్తిగత ఖర్చులకు ఇబ్బంది లేకుండా ఉద్యోగం చేస్తూ మీరు అనుకునే గోల్ కీరీచ్ అయ్యే విధంగా మీరు సమయపాలననీ మార్చుకొని ఆ దిశగా అడుగులు వేయాలన్నారు. జీవితంలో మనం ఏదైనా సాధించాలంటే వేసే మొదటి అడిగే అత్యంత క్లిష్టమైనదని నాకిష్టమైన అడుగుని మనం చేదించి ముందుకు వెళితే దేనినైనా సాధించేందుకు ఎన్నో సులువైన మార్గాలు అందుతాయని వారన్నారు, ఇక్కడికి వచ్చిన 25 కంపెనీలకు ధన్యవాదాలు తెలిపారు, ఈ జాబ్ మేళాలో పెద్ద ఎత్తునా పాల్గొన్న 466 మంది నిరుద్యోగులకు గాను 80 మంది ఉద్యోగాలు సాధించాడం ఎంతో సంతోషం అన్నారు.

కంపెనీలలో ఉద్యోగాలు సాధించిన నిరుద్యోగ యువకులకు శుభాకాంక్షలు తెలిపి మీ తెలివితో మీ మేధాశక్తితో జాబ్లో అత్యంత ముందుకు వెళ్లాలని, మీరు తీసుకునే నిర్ణయాల ద్వారా కంపెనీ కూడా అగ్రగామిగా ఉండే విధంగా పనిచేయాలని కంపెనీ బాగుంటేనే మీకు సరైన సమయంలో జీతాలు వస్తాయని, మీకు ఉద్యోగాలు కూడా ఉంటాయని, ఉద్యోగాలలో లోటుపాట్లు కొంత ఒత్తిడి, కొంత ఎక్కువ సమయాన్ని వెచ్చించినప్పటికీ మీ కృషిని చూసి కంపెనీ తప్పకుండా గుర్తించి మిమ్మల్ని ప్రమోషన్స్ తో పెద్ద స్థాయికి తీసుకుపోయే దిశగా ఆలోచనలు ఉంటాయన్నారు. కాబట్టి ఈ ఉద్యోగాలను మీరు సద్వినియోగం చేసుకోవాలని, అలాగే ఈ జాబ్ మేళలో పాల్గొని ఉద్యోగం సాధించని నిరుద్యోగ యువకులు, యువతులు అధైర్య పడుద్దని మళ్లీ నేను అనేక ఎన్జీవో లతో అనేక ఐటీ కంపెనీలు నాకు తెలుసని వారితో మాట్లాడి మరోసారి జాబ్ మేళా కండక్ట్ చేస్తానని చెప్పారు. ఈ మేరకు దాంట్లో మీరంతా పాల్గొని ఉద్యోగం సాధించొచ్చని వారి లోపల ధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో పలు కంపెనీల హెచ్ ఆర్ లు, మ్యాజిక్ బస్సు ఫౌండేషన్ హైదరాబాద్ ఇన్చార్జి ప్రేమ్, మహేందర్, వీర్ సావర్కర్ సేవా సమితి అధ్యక్షులు సంతోష్, విశాల్, తేజ, బీజేపీ కూకట్ పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర రావు, బీజేపీ సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్, డాకయ్య, రాష్ట్ర డేటా సెల్ ఇంచార్జ్ విజయ భవాని, ఎర్ర స్వామి, రమేష్ నాయర్, తూము శైలేష్, రవి గౌడ్, పొలాకి కిషోర్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ ఇ సాయి, క్రాంతి, నిశ్చల్, రాజేశ్వరీ, కార్తీక్, తిరుపతి, జిల్లా మనోజ్, తదితర నాయకులు పాల్గొన్నారు.



కూకట్పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్ బి కి చెందిన ప్రజా సేవకుడు, ప్రజా నాయకుడు తుమ్మల మోహన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా కూకట్పల్లిలో ఉన్న బాలవికాస్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఫర్ డిజేబుల్ చిల్డ్రన్స్ లో పిల్లలకు వారికి నోట్ బుక్స్, పెన్స్, బిస్కెట్లు పంచారు. - కూకట్ పల్లి, (వాయిస్ టుడే)

# సమగ్ర కులగణన ద్వారానే 57 కులాలకు న్యాయం

### బి సి ఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి



సికింద్రాబాద్, అక్టోబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): సమగ్ర కులగణన ద్వారానే 57 కులాలకు న్యాయం జరుగుతుందని బి సి ఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి నాయకులు చెప్పారు. బి సి ఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి ఎగ్జిక్యూటివ్ మీటింగ్ సమావేశం హైదరాబాదులోని లకిడికపూల్ లో మంగళవారం జరిగింది.ఈ సమావేశంలో బీసీ ఏ కులాలకు సంబంధించిన 57 కులాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీసీ ఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి గౌరవ అధ్యక్షులు ప్రొఫెసర్ బాగయ్య, రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ నరహరి, ముత్యాల నరసింహులు హాజరై మాట్లాడారు. సమగ్ర కుల గణన చేపడుతున్నందున బీసీ కమిషన్ వివిధ జిల్లాలో పర్యటిస్తుందని తెలిపారు. జిల్లాల వారీగా బీసీ ఏ కులాలకు సంబంధించిన సంఘం పెద్దలు సామాజిక వేత్తలు మేధావులు జిల్లాలో వారు ఎదుర్కొంటున్న రకరకాల సమస్యలను బీసీ కమిషన్ కు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా సమగ్ర కులగణలో 57 కులాలకు చెందిన కులగణనపై పరిరక్షణ సమితి జిల్లా నాయకులకు దిశ నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ట్రెజరర్ ఎంఎల్ అంబటి సుధాకర్, కంటే రామచందర్,సాంబమూర్తి, ప్రొఫెసర్ సాంబయ్య, అద్వకేట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వాల్టా చట్టం నుండి విశ్వబ్రాహ్మణులు విశ్వకర్మలను మినహాయించాలి

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి కోరిన కుందారం గణేష్ చారి

సికింద్రాబాద్, అక్టోబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం వాల్టా చట్టం నుండి విశ్వబ్రాహ్మణులు విశ్వకర్మలను మినయించాలని బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి డిమాండ్ చేశారు. ఈ మేరకు హైదరాబాదులో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ వాతావరణం లో జీవిస్తున్న కమ్మరి వడ్రంగిలు ఈ వాల్టా చట్టం ద్వారా వాళ్ళ బతుకులు రోడ్డు మీద పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో 11 కోట్ల మంది విశ్వబ్రాహ్మణులు కార్పెంటర్ పనిచేస్తున్న వర్కర్స్ కు మినహాయింపు ఇచ్చే విధంగా ఈ వాల్టా చట్టం కు సవరణ చేయాలని కోరారు. మూత బడ్డ సామీలను వెంటనే తిరిగి ప్రారంభించే విధంగా కేంద్ర ప్రభుత్వం మంత్రి కిషన్ రెడ్డి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మంత్రిని కలిసిన వారిలో జయరాజ్, అరవింద్ కుమార్, బ్రహ్మాచారి, నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయాలకు అతీతంగా ప్రజల కోసం పనిచేస్తా

### సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు గౌడ్



సికింద్రాబాద్, అక్టోబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజకీయాలకు అతీతంగా ప్రజల కోసం పనిచేస్తానని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు గౌడ్ అన్నారు. మంగళవారం సీతాఫల్మండి డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. జోషీ కాంపౌండ్ లో రూ.33 లక్షల ఖర్చుతో సీ.సీ. రోడ్డు నిర్మాణం పనులను, టీ.ఆర్.టీ. కాలనీ పార్కు లో రూ.7 లక్షల ఖర్చుతో ఓపెన్ జిమ్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రజలకు ఉపకరించే కార్యక్రమాలను, అభివృద్ధి పనులను తాను చేపడుతున్నానని చెప్పారు. జోషి కాంపౌండ్, టీ.ఆర్.టీ. క్వార్టర్స్ ప్రాంతాలను సమస్యల రహిత ప్రాంతాలుగా తీర్చి దిద్దితున్నామని చెప్పారు. సీతాఫల్మండి లో నిర్మించే ప్రభుత్వ కళాశాల నూతన భవన నిర్మాణానికి ఈ ప్రభుత్వంలో నిధుల కొరత ఏర్పడటం దురదృష్టం అన్నారు. అనంతరం డివిజన్ కార్పొరేటర్ సామల హేమ మాట్లాడుతూ సితాఫలమండీ డివిజన్ లో అన్ని సమస్యలను స్థానిక ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ సహకారంతో పరిష్కరించామన్నారు. ప్రజల కోసం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల వద్ద పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రోటోకాల్ పాటించకుండా అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడం సరికాదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కరాటే రాజు, జోషి కాంపౌండ్ అధ్యక్షుడు రాజ సుందర్, ప్రధాన కార్యదర్శి సుబాష్, టీ.ఆర్.టీ. కాలనీ సంఘం నేతలు జుగ్ను శేఖర్, రాజేష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.




# దక్షిణ మధ్య రైల్వేలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

సికింద్రాబాద్, అక్టోబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): సత్యనిష్ట సంస్కృతితో దేశ ప్రగతి అనే నినాదంతో దక్షిణ మధ్య రైల్వే విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా సికింద్రాబాద్ రైల్ నిలయంలో నిర్వహించిన ఈ వారోత్సవాలకు ముఖ్యఅతిథిగా దక్షిణ మధ్య రైల్వే మాజీ జనరల్ మేనేజర్ గజానన్ మాల్యా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు తమ రోజు వారి పనిలో సమర్ధవంతమైన పనితీరుతో , అత్యుత్తమ లక్షణాలతో రైల్వే వంటి ప్రభుత్వ సంస్థలో గణనీయమైన ఫలితాలు సాధిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా చాణక్యుడి కాలం నుండి ప్రస్తుత ఆధునిక సాంకేతికతతో నడిచే ప్రపంచం వరకు విజిలెన్స్ ప్రాముఖ్యతను వివరించారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్కుమార్ జైన్ మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వే నిఘా విభాగం 3 నెలల పాటు జోన్ వ్యాప్తంగా ప్రివెంటివ్ విజిలెన్స్ చేపట్టిన వివిధ అవగాహన కార్యకలాపాలను చేపట్టినట్లువెల్లడించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ విభాగం రూపొందించిన అనిమిషా' విజిలెన్స్ బులెటిన్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగర్వాల్, దక్షిణ మధ్య రైల్వే సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ వినయన్ వివిధ శాఖలకు చెంది అధికారులు పాల్గొన్నారు.

# సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, కుల అంశాలపై సర్వే ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

## యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, కుల అంశాలపై సర్వేకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం హాలు నందు ఇంటింటి సర్వే కార్యక్రమం ఏర్పాట్లపై మాస్టర్ ట్రైనర్ లు పి పి టి ద్వారా సర్వే ఏవిధంగా చేయాలన్నది అందరికి అవగాహనా కల్పించారు. సంబంధిత కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర సర్వే నవంబర్ లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మున్సిపల్ పరిధిలో అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించి,అవసరమైన చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్లకు ఆదేశించారు. డిజిటలైజేషన్ కోసం డేటా ఎంట్రీ ఆపరేటర్లను కూడా ఏర్పాటు చేయాలన్నారు. సర్వే నిర్వహణ కోసం ఎమ్యూనేటర్లకు సంబంధించిన ప్రత్యేక శిక్షణను ట్రేనర్స్ ఆఫ్ ట్రేనర్స్ ద్వారా ఏర్పాటు సర్వే పనిని వేగంగా మరియు విజయవంతంగా పూర్తి చేయడానికి అత్యుత్తమ ఎమ్యూనేటర్లను ఎంపిక చేయాలని, అవసరమైతే అదనంగా ఎమ్యూనేటర్లు కూడా సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.

ఈ సర్వే అన్ని ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తుందని, ఎటువంటి తప్పులు లేకుండా, ఎంత త్వరగా సాధ్యమైతే అంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్ ,జిల్లా ముఖ్య కార్యనిర్వాహక అధికారి శోభరాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి,యమ్. పి. డి. ఓ,మున్సిపల్ అధికారులు,ఏ ఎస్ ఓ,యమ్ పి ఎస్, టీచర్స్, ఓ,పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా ఎం మ్ . హనుమంత రావు, భాద్యతలు స్వీకరించారు. అంతకు ముందు సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ గా పనిచేశారు. ఈ సందర్భంగా గతంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గా పనిచేసిన హనుమంతు జడంగే నూతనంగా వచ్చిన కలెక్టర్ హనుమంతరావుకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

- భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి)



# లండన్‌లో ఉన్న థేమ్స్ నదిలా మన మూసి నదిని కూడా అభివృద్ధి చేసుకుందాం

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య లండన్ పర్యటనలో భాగంగా ఎన్ ఆర్ ఐ లు మీట్ అండ్ గ్రేట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ..కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నారైలు ముఖ్యపాత్ర వహించారన్నారు. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా వివిధ దేశాల్లో పర్యటించి ముఖ్యమంత్రి,మంత్రివర్గ సభ్యులు అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే రాష్ట్రానికి 40 వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. తెలంగాణలోని యువత ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా సరే ఉద్యోగాలు వ్యాపారాలు చేసుకునే విధంగా వారిని తీర్చిదిద్దడానికి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని స్థాపిస్తున్నామని తెలియజేశారు. మూసీ నది ప్రక్షాళన కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, హైదరాబాద్ నగరాన్ని ప్రపంచంలో ఉన్న నగరాలతో పోటీపడే విధంగా మూసీ నదిని అభివృద్ధి చేసి పెట్టుబడులు వ్యాపార కార్యక్రమాలు పెంపొందించేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తుందన్నారు.లండన్ లోని థీమ్స్ నది,దక్షిణ కొరియా రాజధాని సీయోల్ లో ఉన్న చుంగెచాన్ నదిల కంటే కూడా గొప్పగా మూసి నదిని ప్రక్షాళన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు వాటి అమలు విధానంలో ఎన్నారైలు కూడా తమ సూచనలను,సలహాలను ఇచ్చి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. డ్రగ్స్ మాదకద్రవ్యాల నియంత్రణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించింది.వాటికి సంబంధించిన వ్యవహారంలో భాగస్వామ్యం ఉన్న ఎంతటి పెద్దలపైన రాష్ట్ర ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకుంటుందన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఎన్నారై విభాగం ప్రతినిధులు గంప వేణుగోపాల్,సుధాకర్ గౌడ్, సుబ్బురు శ్రీకాంత్, ఇతర ఎన్నారై ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అట్టడుగు ప్రజలకు చేరేలా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి

## :- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు రావు



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అట్టడుగు ప్రజలకు చేరేలా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు రావు అన్నారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టరేట్ లోని అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు కలెక్టర్ కు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం మినీ మీటింగ్ హాల్ లో నూతన బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖ లకు చెందిన అధికారులు

అందరు సమన్వయంతో పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపాలని అన్నారు.జిల్లా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందించాలని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీ లక్ష్మి నర్సింహాస్వామి వారి ఆశీస్సులతో యాదాద్రి భువనగిరి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడపటానికి నావంతు కృషి చేయడం జరుగుతుందని అన్నారు.వివిధ విభాగాల జిల్లా అధికారులతో డిపార్ట్మెంట్ వారీగా సమీక్షించారు.అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రభుత్వ అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవలు అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అట్టడుగు వర్గాలకు అందేలా కృషి చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడతామని తెలిపారు.ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు మనందరం పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్,జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళిక కార్యనిర్వాహక అధికారి శోభా రాణి, ఆర్.డి.ఓ.లు, చౌటుప్పల్ శేఖర్ రెడ్డి, భువనగిరి కృష్ణా రెడ్డి,అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్ అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్‌కు ఉచిత శిక్షణకై దరఖాస్తుల ఆహ్వానం

## ఓయూ సివిల్ సర్వీస్ అకాడమీ డైరెక్టర్ కొండ నాగేశ్వర్

సికింద్రాబాద్, అక్టోబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో కళాశాలలో (2024 -25 విద్యా సంవత్సరం) పీజీ, పీహెచ్డీ చదువుతున్న ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులకు సివిల్స్ లో ఉచిత శిక్షణను అందించేందుకు సివిల్ సర్వీస్ అకాడమీ విద్యార్థుల నుండి అప్లికేషన్స్ కోరుతున్నదని సివిల్ సర్వీస్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ కొండ నాగేశ్వర్ తెలిపారు. వైస్ ఛాన్సలర్ ఆదేశాల మేరకు సర్క్యులర్ను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. అప్లికేషన్ కు సంబంధించిన వివరాలు ఉస్మానియా యూనివర్సిటీ వెబ్సైట్లో పొందుపరిచామని, ఆసక్తిగల అభ్యర్థులు ఉచితంగా అప్లికేషన్ను డౌన్లోడ్ చేసుకొని పని దినాలలో సివిల్ సర్వీస్ అకాడమీ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఉచిత శిక్షణకు అప్లికేషన్ సమర్పించుటకు చివరి తేదీ 8 నవంబర్ 2024 మరిన్ని వివరాలకు ఉస్మానియా యూనివర్సిటీలోని సివిల్ సర్వీస్ అకాడమీ కార్యాలయాన్ని అన్ని పనివేళల్లో సంప్రదించవచ్చని తెలిపారు. అత్యంత నాణ్యంగా బోధించబడే ఈ శిక్షణ తరగతులను ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# జర్నలిస్ట్‌ల అభ్యున్నతికై కృషి చేయాలి

## టి యు డబ్ల్యూజే (ఐ జేయు)
## మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్

దంతాలపల్లి అక్టోబర్29(వాయిస్ టుడే):- :ప్రెస్ క్లబ్ బాధ్యులు జర్నలిస్టుల అభ్యున్నతికై కృషి చేయాలని టీయు డబ్ల్యు జె(ఐ జె యూ)జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ అన్నారు.ఇటీవల మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎర్రబొయిన మురళి యాదవ్ , ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల విజయ్, ఉపాధ్యక్షుడు భూతం రమేష్, సహాయ కార్యదర్శి పడిదం నరేందర్, కోశాధికారి గుగులోతు రవి, ప్రచారకార్యదర్శి ఎరుకొండ సాయి లను మంగళవారం దంతాలపల్లి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో శాల్వాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ బాధ్యులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం కాకుండా జర్నలిస్టుల అందరి సమస్యల పట్ల హక్కుల సాధనకై పోరాడాలన్నారు. యువ జర్నలిస్ట్ మురళి సమర్థవంతంగా పనిచేసి జర్నలిస్టుల, ప్రజల మన్ననలను పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గంధసిరి రవి, జర్నలిస్ట్ వెల్ఫేర్ హౌసింగ్ రాష్ట్ర కమిటీ సభ్యులు బండి సంపత్ కుమార్ , జిల్లా ప్రధాన కార్యదర్శి గాడి పెల్లి శ్రీహరి , జిల్లా ఉపాధ్యక్షులు రావూరి ప్రశాంత్, మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రియాజ్ పాషా, దంతాలపల్లి మండలం మీడియా మిత్రులు జూజ్జురి వెంకటేశ్వర్లు, గుగులోతు జుంకిలాల్ ,కన్నా కరుణాకర్, కారుపోతుల రాములు, బాణాల బిక్షపతి ,కయితోజు శ్రీనివాసచారి, భూపతి కాశయ్య , ఓలాద్రి వెంకట్ రెడ్డి, గుండాల భూపాల్, నీలిగొండ ఉపేందర్ ,సోమవారం నవీన్ కుమార్, జెల్ల శ్రీనివాస్, ఎం. సత్యం, గొల్ల గట్టు దాసు, కొండ వెంకన్న, రాపాక రామ్మూర్తిలతో పాటు తదితరులు ఉన్నారు.

# వచ్చేది దళిత బహుజన రాజ్యమే

## అగ్రకులాలకు అగ్రకుల భావజాలం కలిగిన బీసీలకు బానిసలుగా మారకండి
## ప్రముఖ అంబేద్కర్ అభ్యుదయ వాది గులగట్టు దాసు



దంతాలపల్లి, అక్టోబర్29(వాయిస్ టుడే): రాష్ట్రంలో రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా దళిత బహుజనులు కూడా ఎదిగారని, అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కును సంపూర్ణంగా వినియోగించు కుంటున్నాం అని మంగళవారం నాడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ప్రముఖ అంబేద్కర్ అభ్యుదయ వాది గులగట్టు దాసు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రకులాల సంపన్నులు తమ ప్యాలేస్లు ఫామ్ హౌస్ లనుండి బయటకు వచ్చి క్యూ లో నిలబడి ఓటువేసే ఓపిక లేకుండాపోయిందని, తెలంగాణ లో లంబాడీలు మాల మాదిగలు పూర్తిగా తమ ఓటు తమకే వేసుకునే చైతన్యం వచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం లో పూర్తి గా పదవులు రెడ్లకే ఇచ్చుకున్నారని, ఇక మూసి నది పేరుతో ప్రజల రక్తాన్ని శ్రమను (పేదల శ్రమ) దోచుకోవాలని చూస్తున్నారు. మూసి సుందరీకరణ బడా మోసం ప్రజలారా ప్రభుత్వ మార్పు కోరుకున్నాము మార్పు రావాలి అని భావించింది మనం దోపిడీ చేస్తున్నది అదిపత్య కులాలు ఇది ముమ్మాటికి నిజం అని అన్నారు. అంబేద్కర్ మహాశయుడు ఓటు హక్కు అనే మహా ఆయుధాన్ని మనకందించారు కాంగ్రెస్ ప్రభుత్వం మన తేనె తుట్టే పై.(మన బ్రతుకుల పై) రాయి విసురుతోంది తేనె టీగలై విజృంభించాలి దళిత బహుజను ల బ్రతుకులు మార్చు కోవాలి ఓటు అనే ఆయుధంతో దళిత బహుజన రాజ్యాన్ని సాధించుకోవడానికి ప్రజలు ఓటుకు నోటును వదులు కుందాం అధికారమే లక్ష్యంగా పని చేద్దాం అని అన్నారు.



# అన్నదానం అభినందనీయం: తొర్రూరు సిఐ జగదీష్

వాయిస్ టుడే తొర్రూరు అక్టోబర్ 29: తొర్రూరు పట్టణ కేంద్రంలో పేద ప్రజలకు ప్రతి మంగళవారం అన్నదాన కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని తొరూరు సిఐ కె.జగదీష్ అన్నారు.డివిజన్ కేంద్రంలోని జయశంకర్ సర్కిల్ లో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని సీఐ జగదీష్ ప్రారంభించి మాట్లాడారు. గత తొమ్మిది సంవత్సరాల కాలం నుండి మండలంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ మన్ననలు పొందుతున్న స్వచ్ఛంద సంస్థ 3 నెలల కాలంగా పుట్టిన రోజు, వివాహాది శుభకార్యాలు పురస్కరించుకుని దాతలను భాగస్వాములు చేస్తూ ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. అందులో భాగంగా తన పుట్టినరోజున ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం తృప్తినిస్తుందని చెప్పారు. పేద ప్రజలకు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఫౌండర్ సిరికొండ విక్రమ్ కుమార్, సంస్థ ప్రతినిధులు కొత్త వెంకట్ రెడ్డి, మియాపురం రమాకాంత్, కాసోజు రాజేష్, మద్దెల సంతోష్, ఎనమాల శ్రీధర్, నక్క మహేందర్ పాల్గొన్నారు.



# ఎస్సీ ఉప కులాలకు న్యాయం చేస్తాను

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 29: కరీమాబాద్ అంబేద్కర్ భవన్ యందు అంబేద్కర్ విగ్రహం బుద్ధుని విగ్రహం మరియు ఉపాషిక బొమ్మల కట్టయ్య మొదలైన మహనీయుల విగ్రహాలకు కడారి కుమార్ పూలమాలలు వేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి వరంగల్ జిల్లా కన్వీనర్ గా కడారి కుమార్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఇట్టి కార్యక్రమాన్ని పురస్కరించుకొని మొదటిసారిగా తమ యొక్క గురువు గారైన ఉపాసిక బొమ్మల్ల కట్టయ్య ఆశయా సాధనకు తను ముందుకు సాగుతానని మరియు ఎస్సీ ఉప కులాలకు న్యాయం చేస్తానని కడారి కుమార్ మహనీయుల విగ్రహాల కు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో కన్వీనర్ ఉసిల్ల దయాకర్ రమాబాయి, మహిళా మండలి జిల్లా నాయకురాలు తరాల రాజమణి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు, జక్కుల రాజు కార్యదర్శి తరాల రవితేజ, కోశాధికారి బొమ్మల రాంప్రసాద్, మగ్గిడి సుధాకర్ గాలి రాజ్ కుమార్, గుజ్జ సురేందర్, స్వామి, ఒంటెల సురేష్, ఒగ్గుల నరేందర్, జక్కుల నాగరాజు, జె నరేష్, బొమ్మల సిద్దు, ఎరుకల కళావతి, రవి, గుజ్జ శీను, తదితరులు పాల్గొన్నారు.

# వేం నరేందర్ రెడ్డినీ కలసిన రైల్వే మజ్దూర్ యూనియన్ యూత్ నాయకులు ముత్యాల విజయ్



వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 29: ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి మూసి పునర్జీవనం పై అధ్యయనం చేయడానికి దక్షిణ కొరియాలోని హనునది నీ ఇతర ప్రాంతాలను పరిశీలించి దిగ్విజయంగా పర్యటన పూర్తి చేసుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా వేం నరేందర్ రెడ్డిని కాజీపేట్ రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజన్ యూత్ అధ్యక్షులు ముత్యాల విజయ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు.

# ఝాన్సీ రెడ్డిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



వాయిస్ టుడే తొర్రూరు అక్టోబర్ 29: ఇటీవల తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ లో వేదిక కూలిన ఘటనలో గాయపడి హైదరాబాదులో చికిత్స అనంతరం బంజారాహిల్స్ లోని ఆమె స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని మంగళవారం కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందాడి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఝాన్సీ రెడ్డి త్వరగా కోలుకొని నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,తొర్రూరు,రాయపర్తి మాజీ మండల అధ్యక్షులు జక్కుల రాం రెడ్డి,మాచర్ల ప్రభాకర్,కాంగ్రెస్ బీసీ సెల్ నాయకులు దీకొండ మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 30 అక్టోబరు 2024

## వెటర్నరీ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సట్ల వెంకట్



వాయిస్ టుడే-తొర్రూరు అక్టోబర్ 29: మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన పశు వైద్యాధికారి డాక్టర్ సట్ల వెంకట్ వెటర్నరీ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంఘ రాష్ట్ర బాధ్యులు వెంకట్ నియామకాన్ని ప్రకటించారు.ఆయన గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పశు వైద్య సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా, అసోసియేట్ ప్రెసిడెంట్ గా, రాష్ట్ర ఉపాధ్యక్షునిగా, వరంగల్ జిల్లా పశువైద్యుల సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేసి పశు వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. పీ ఆర్ సీ అమలు చేసేందుకు, 500 నూతన పశు వైద్యులను భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించడంలో డాక్టర్ వెంకట్ సఫలీకృతమయ్యారు. ఇప్పటివరకు మహబూబాబాద్ జిల్లా డిఆర్డిఏ ఏపీడిగా పనిచేసి తదనంతరం మాతృ సంస్థ అయిన పశుసంవర్ధక శాఖకు వెళ్లారు. ప్రస్తుతం మెదక్ జిల్లా పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకట్ మాట్లాడుతూ.... పశువైద్యుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని, సంఘ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర బాధ్యులకు కృతజ్ఞతలు.



## ఖిలా వరంగల్ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలోఘనంగా ఫ్రెషర్స్ డే సంబరాలు

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 29: ఖిలా వరంగల్ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రి కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం తెలుపుతూ ఆత్మీయ సమ్మేళనం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా నలబై రెండవ డివిజన్ కార్పోరేటర్ గుండు చందన పూర్ణచందర్ హాజరయ్యారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా" వి .రాధిక ,వైస్ ప్రిన్సిపల్ డా" యం .మమత సురేష్ మరియు ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని అలరించారు .

కళాశాల ప్రిన్సిపల్ రాధిక మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకై ఎన్నో విషయాలు తెలియజేస్తూ దేవాలయంలో దైవప్రతిమలా ఉండాలనీ బయట కొబ్బరికాయలు కొట్టే రాయిలా ఉండకూడదనీ సమయం చాలా విలువైందని దానిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థినులకు తెలియజేసారు. డివిజన్ కార్పోరేటర్ చందన పూర్ణచందర్ మాట్లాడుతూ విద్యార్థులతో ఈ కళాశాల దేవాలయం అనీ గురువులు దైవంతో సమానమనీ ఈ కళాశాలలో సీటు పొందడం అదృష్టమనీ తెలియజేసారు. ఈ కళాశాలలో అందరూ ఆత్మీయంగా పలకరిస్తారంటూ ఉత్తమ అధ్యాపకులున్న ఈ కళాశాల పేరు నిలబెట్టే బాధ్యత యువతగా తమమీద ఉందన్నారు. వైస్ ప్రిన్సిపల్ డా" మమతగారు మాట్లాడుతూ భారతదేశం యొక్క భవిష్యత్తు విద్యార్థుల చేతిలోనే ఉందంటూ ఉత్తమ పౌరులుగా ఎదగాలి అన్నారు. అధ్యాపకులు సురేష్ మాట్లాడుతూ ఏదేశమేగినా ఎందుకాలిడినా మన జన్మభూమిని మరవవద్దు అని తెలియజేసారు. కార్యక్రమంలో విద్యార్థులు తమ ఆటపాటలతో అలరించి కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.



## రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తుంది

**విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని కొనసాగించాలి**

**విద్యార్థులు మహిళల పట్ల గౌరవాన్ని కలిగి ఉండాలి**

**జిల్లా స్పోర్ట్స్ మీట్ - 2024 ముగింపు వేడుకల్లో ఎంపీ డా. కావ్య**

హనుమకొండ జిల్లా, అక్టోబర్ 29 (వాయిస్ టుడే): క్రీడలు జాతీయ సమైక్యత భావాన్ని పెంచుతాయని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. మంగళవారం ధర్మసాగర్ మండలం కరుణాపురంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాటశాలలో నిర్వహించిన జిల్లా స్పోర్ట్స్ మీట్ - 2024 ముగింపు వేడుకలకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యకు అధిక ప్రాధాన్యమిస్తోందని అన్నారు. రాష్ట్రంలో అత్యున్నత ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలను చేపడుతుందని పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేకత చొరవత స్టేషన్ ఘనపూర్ లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను త్వరలో నిర్మించుకోబోతున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల పట్ల ప్రత్యేక శ్రద్ధతో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నదని, క్రీడాకారులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తి ని పెంపొందించుకోవాలని ఎంపీ కావ్య విద్యార్థులకు సూచించారు. క్రీడలతో శారీరదారుఢ్యం, జ్ఞానం పెరుగుతుందని, క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుని క్రీడల్లో మెళకువలను నేర్చుకుని ముందుకువెళ్లాలన్నారు. ఆటల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమి గెలుపునకు నాంది అవుతుందని సూచించారు. సమాజం మీకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగిన ప్రతి ఒక్కరు సమాజానికి తిరిగి చెల్లించాల్సిన బాధ్యత ఉంటుందని అన్నారు. సమాజ నిర్మాణంలో భాగమైన విద్యార్థులు ఇప్పటి నుండే మహిళల పట్ల గౌరవాన్ని కలిగి ఉండాలని అన్నారు. అనంతరం క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మెమెంటోలు, సర్టిఫికెట్ లను విధ్యర్దులకు అందజేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రవికుమార్, ఆర్.సి.ఓ రాజ్ కుమార్, మనోహర్ రెడ్డి, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల తరపున పోరాడుతాం.. ప్రజలకు అండగా ఉంటాం

**విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపడాన్ని ఒప్పుకోం**

**విద్యుత్ చార్జీలు పెంచకుండా పోరాడిన ఘనత బీఆర్ఎస్ పార్టీది**

**సంక్షేమం, అభివృద్ధి చాతకాకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు**

**సంబరాలను అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే**

**మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**



హనుమకొండ జిల్లా, అక్టోబర్ 29 (వాయిస్ టుడే): పేదల తరపున బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని.. ప్రజలకు అండగా ఉంటామని.. విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపడాన్ని ఒప్పుకోబోమని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. విద్యుత్ చార్జీల పెంపుదల ఆలోచన ప్రతిపాదనల తిరస్కరణ సందర్భంగా మంగళవారం సాయంత్రం రోజున నక్కలగుట్టలోని టీఎస్ఎన్పీడీసీఎల్ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ శ్రేణులు వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి మిఠాయిలు పంచి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంచకుండా పోరాడిన ఘనత బీఆర్ఎస్ పార్టీ, నాయకుడు కేటీఆర్ ది అని, శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసుదనచారి దేనని అన్నారు.

**బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు అండగా ఉంటుంది..**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 18,500 కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపాలని చూసిందని అన్నారు. కేసీఆర్ పది సంవత్సరాల్లో ఏనాడూ విద్యుత్ చార్జీలు పెంచలేదని తెలిపారు. విద్యుత్ చార్జీల పెంపునకు వ్యతిరేకంగా పబ్లిక్ హియరింగ్ లో పాల్గొని ఈ.ఆర్.సి ని కేటీఆర్ విద్యుత్ బిల్లుల పెంచకుండా ఒప్పించారని అన్నారు. మొత్తం ఉమ్మడి రాష్ట్ర చరిత్ర నుంచి మొదలుకొని ఇప్పటిదాకా ప్రధాన ప్రతిపక్షం వాదనలోని సహేతుకతను, న్యాయాన్ని విని సంపూర్ణంగా చార్జీల పెంపు ప్రతిపాదనలను ఈ.ఆర్.సి తిరస్కరించడం ఇదే మొదటిసారి అని.. ఆ ఘనత కేటీఆర్ దక్కుతుందని అన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల గొంతుకను బలంగా వినిపిస్తామని వినయ్ భాస్కర్ తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి చాతకాకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని వినయ్ భాస్కర్ మండిపడ్డారు. హైదరాబాద్ మాదిరి వరంగల్ ప్రజల జోలికి వస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. పేద ప్రజల తరపున పోరాడుతామని వినయ్ భాస్కర్ తెలియజేశారు.

**సంబరాలను అడ్డుకున్న పోలీసులు - ఉద్రిక్తత..**

విద్యుత్ చార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్న నేపథ్యంలో కేటిఆర్ పిలుపు మేరకు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో సంబరాల కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో కార్యకర్తలు పార్టీ కార్యాలయం నుంచి బైక్‌పై నక్కలగుట్టలోని టీఎస్ఎన్పీడీసీఎల్ కార్యాలయం వద్ద చేరుకున్నారు. ఈ క్రమంలో అప్పటికే అక్కడకి చేరుకున్న సుబేదారి, హనుమకొండ పోలీస్ స్టేషన్ సీఐలు, ఇతర పోలీసు సిబ్బంది కార్యాలయ గేట్లను మూసి వేశారు. అయితే బీఆర్ఎస్ శ్రేణులు కార్యాలయం ఎదుట బాణసంచా కాల్చే ప్రయత్నం చేశారు. పోలీసు సిబ్బంది బీఆర్ఎస్ శ్రేణుల చేతుల్లో ఉన్న టపాసులను సైతం లాక్కునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే తోపులాట జరిగింది. బీఆర్ఎస్ శ్రేణులపై పోలీసులు దౌర్జన్యానికి దిగారు. పలువురిని తోసేశారు. దీంతో దాస్యం వినయ్ భాస్కర్ తెలంగాణలో నిరసన తెలపడంపై నిర్బంధం కొనసాగుతున్న వేళ కనీసం సంబరాలను సైతం చేసుకోనియకపోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని విమర్శించారు. ఈ నిరంకుశ, నియంతృత్వ ప్రభుత్వపు పోకడలకు ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్లు సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు బోయినపల్లి రంజిత్ రావు, సంకు నర్సింగ్, సోదా కిరణ్, మాజీ కార్పొరేటర్లు సారంగపాణి, బాబురావు, లక్ష్మీనారాయణ, వేణు, నాయకులు పులి రజినీకాంత్, సుంచు కృష్ణ, నయీమొద్దీన్, ఖుద్దూస్, విద్యార్థి నాయకులు రాకేష్ యాదవ్, శ్రీకాంత్ చారి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డ్ కుటుంబానికి 30 లక్షల ప్రమాద బీమా అందజేత




వరంగల్ (వాయిస్ టుడే) అక్టోబర్ 29 : వరంగల్‌లో హోంగార్డ్ కుటుంబానికి 30 లక్షల ప్రమాద బీమా అందజేత తొలిసారిగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదంలో మరణించిన హోంగార్డ్ కుటుంబానికి వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా సోమవారం రూ. 30 లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ హోంగార్డ్ విభాగానికి చెందిన వి. సుధాకర్ మామూనూర్ నాల్గవ పటాలంలో విధులు నిర్వహిస్తుండగా, గత ఆగస్టు 13వ తేదిన మామూనూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో హోంగార్డ్ సుధాకర్ మరణించారు.



## తల్లి తండ్రులను కోల్పోయిన చిన్నారి విద్య అభ్యాసానికి వాక్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ వన్నాల వెంకట రమణ

వరంగల్ (వాయిస్ టుడే) అక్టోబర్ 29: సోమవారం రోజు వరంగల్ జిల్లా, ఎల్ బి నగర్ లో నివసిస్తున్న మల కుమారి రాజు అక్క మరియు బావ ఇటీవల ఇద్దరు మరణించగా వారి అమ్మాయి దాసరి శాన్విక ఒంటరిగా ఉండటం వలన తనకు విద్య అభ్యాసానికి ఆసక్తి ఉన్న ఆర్థిక స్థోమత లేకపోవడం తో బాలిక విషయం తెలుసుకున్న వన్నాల వెంకటరమణ వాక్ ఫౌండేషన్ తరుపున చిన్నారికి విద్య అభ్యాసనీకై ఆర్థిక సహాయం అందించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ వారి వెంట భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి భాకం హరిశంకర్ అపురూప సాయి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 29: జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశించారు. మంగళవారం నాడు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో రోడ్ల భవనాల శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరూ వైకల్యం బారిన పడకుండా, ప్రాణాలు కోల్పోకుండా ప్రమాదాలు జరగకుండా రోడ్డు భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు సక్రమంగా లేకపోవడం, సైన్ బోర్డు లు,అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్ లు లేకపోవడం వల్ల అక్కడక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. సంబంధిత ఇంజనీరింగ్ శాఖలు అలాంటి ప్రదేశాలను గుర్తించి వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీస్,రవాణా ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. పట్టణాలలో సరయిన పార్కింగ్ స్థలాలు లేక రోడ్లపైనే పార్కింగ్ చేసే చేస్తున్నారని, మున్సిపల్ అధికారులు పార్కింగ్ స్థలాలను గుర్తించాలన్నారు.

గతంలో సమావేశంలో గుర్తించిన 17 బ్లాక్ స్పార్ట్స్ పై తీసుకొన్న చర్యలపై సమీక్షించారు. గతంలో బ్లాక్ స్పాట్స్ ను గుర్తించిన 17 పనులలో 15 పనులు పూర్తి చేశారని మిగతా పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. యువత ట్రిబుల్ బైక్ డ్రైవింగ్ చేస్తున్నారని, ఓవర్ టేక్ డ్రైవింగ్ చేయకుండా కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు రోడ్ భద్రత, ప్రమాదాలు నివారించుటకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. హైవే రోడ్ల పైన స్పీడ్ బ్రేకర్స్ అలాగే,మూల మలుపుల వద్ద హెచ్చరిక బోర్డ్స్ ఏర్పాటు చేయించాలని అన్నారు. టూ విల్లర్ పై వెళ్ళుటకు రోడ్లకు ఇరు వైపుల మార్బ్ ను తరచూ పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఫోర్త్ లైన్స్ రోడ్స్ ఉన్నచోట్ల ప్రజలకు ఇబ్బంది కలుగకుండా క్యాష్ బెరియర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో వాహనాల వేగాన్ని నియంత్రించుటకు డబుల్స్ స్టిక్స్ ను ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. 18.సంవత్సరాల లోపు పిల్లల డ్రైవింగ్ చేయకుండా చూడాలని, హైవేలలో చీకటి వల్ల ప్రమాదాలు కలిగే అవకాశం ఉన్నందున సరైన లైటింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా డిసిపి రవీందర్ మాట్లాడుతూ మామునుర్ ఎయిర్పోర్ట్ హైవే ప్రాంతంలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నందున స్పీడ్ బ్రేకర్లు తో పాటు సిసి కెమెరాలు ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి డిసిపి రవీందర్, ఆర్ అండ్ బి అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి జైపాల్ రెడ్డి ,జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి జ్ఞానేశ్వర్, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా సతీష్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రోడ్ సేఫ్టీ హైదరాబాద్ రవి , టిజిఆర్టీసీ డి ఎం మోహన్ రావు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పట్టబద్రుల ఓటర్ నమోదు కోసం ప్రత్యేక సెల్ ప్రారంభం

**బరిలో ఎవరు నిలిచినా కాంగ్రెస్ మద్దతుదారునికే ఓటు వేయాలని కోరిన కాంగ్రెస్ నేతలు**




కరీంనగర్ అక్టోబర్ 29(వాయిస్ టుడే)మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు త్వరలో జరుగన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పట్టభద్రుల ఓటర్ నమోదుకు నవంబర్ 6 చివరి తేదీ అయినందున, జిల్లా వ్యాప్తంగా అత్యధికంగా పట్టభద్రుల ఓటు నమోదు చేపట్టాలనే ఉద్దేశంతో పిసిసి, డిసిసి ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు, విభాగాల అధ్యక్షులతో కలిసి నేడు డిసిసి కార్యాలయంలో పట్టబద్రుల ఓటర్ నమోదు కోసం ప్రత్యేక సెల్ ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల పర్యవేక్షణ కమిటీ సభ్యులు మడుపు మోహన్ లకు పలువురు పట్టబద్రులు ఫామ్ 18 ఓటరు నమోదు దరఖాస్తు ఫారంలను అందజేయడం జరిగింది. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి నేతలు మాట్లాడుతూ 2021 నవంబర్ 1వ తేదీకి (3 సంవత్సరాలు) ముందు డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు 2024 నవంబర్ 6 తేదీ లోపు తమ ఓటు నమోదు చేసుకోవాలని, గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన పట్టభద్రుల సైతం తిరిగి కొత్తగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాల్సి ఉంటుంది అని, ఇందుకోసం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ విభాగం ద్వారా పట్టభద్రులకు ఎలాంటి సందేహాలు ఇబ్బందులు ఉన్న పరిష్కరించటానికి కృషి చేయడం జరుగుతుందని, ఆన్లైన్ మరియు ఆఫ్ లైన్ రెండు పద్ధతుల ద్వారా ఓటు నమోదు చేసుకోవచ్చని ఇందుకోసం ఆధార్ కార్డు, ఓటర్ ఐడి కార్డ్, డిగ్రీ మెమో, పాస్పోర్ట్ సైజ్ ఫోటో తో పాటు ఫామ్ 18 లో పూర్తి వివరాలను పొందుపరిచి కార్యాలయంలో అందజేయవచ్చునని, కాంగ్రెస్ పార్టీకి చెందిన సంబంధిత బాధ్యులు ఆ ఆ ఓటర్ నమోదు ఫారాలను జిల్లా ఎన్నికల విభాగానికి అందజేసి ఓటు నమోదు చేయించడం జరుగుతుందని, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ సూచనతో ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, పట్టణాలు డివిజన్ స్థాయిలో నేరుగా పట్టభద్రులను కలిసి ఓటరు నమోదు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. కాగా బరిలో ఎవరు నిలిచినా, కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపిన ఎమ్మెల్సీ అభ్యర్థికే పట్టభద్రులు తమ ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ నేతలు పట్టభద్రులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాలు, విభాగాల అధ్యక్షులు శ్రీమతి కర్ర సత్య ప్రసన్నారెడ్డి, పడాల రాహుల్, ఎండి తాజుద్దీన్, పులి ఆంజనేయులు గౌడ్, పురం రాజేశం, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్, నాయకులు రామిడి రాజిరెడ్డి, నిహాల్ అహ్మద్, వంగల విద్యాసాగర్, హైమద్ అలీ, సిరిపురం నాగప్రసాద్, బోనాల మురళీ మనోహర్, గడ్డం శ్రీరాములు, శ్రీమతి లావణ్య, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ బాధిత కుటుంబానికి 5 లక్షల ఎక్స్‌గ్రేషియా మంత్రి పొన్నం ప్రభాకర్ అందజేత



కరీంనగర్ అక్టోబర్ 29(వాయిస్ టుడే)గల్ఫ్ బాధిత కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం రాష్ట్ర ప్రభుత్వం అందించింది. ఈ మేరకు ఎక్స్గ్రేషియాను కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ లో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బాధిత కుటుంబానికి అందజేశారు. గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న తెలంగాణ కార్మికులు అక్కడ ఏ కారణం తోనైనా మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే నిర్ణయించింది. డిసెంబర్ 7 2023 నుంచి ఈ ఆర్థిక సహాయం అందుతుందని పేర్కొంటూ, దీనికి సంబంధించిన ఉత్తర్వులు ప్రభుత్వం జారీ చేసింది. ఉపాధి కోసం సౌదీ అరేబియా వెళ్లిన కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామానికి చెందిన పులి అంజయ్య జూన్ 27, 2024 రోజున మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులు ఈ మేరకు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో పులి అంజయ్య కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల ఎక్స్రేషన్ మంజూరు చేసింది. దీంతో అంజయ్య భార్య పులి రేణుకకు కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్లో మంగళవారం రాత్రి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి, మానకొండూర్ ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే మడమ తిప్పదని, మాట మీద ఉండే ప్రభుత్వం అని నిరూపించుకున్నదని పేర్కొన్నారు. గల్ఫ్ బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని తెలిపారు. గల్ఫ్ బాధితుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని వెల్లడించారు. గల్ఫ్ కార్మికులు ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

# అభివృద్ధి చూసి ఓర్వలేకనే మాజీ శాసన సభ్యుల అసత్యపు ఆరోపణలు

**బలహీన వర్గాల నాయకుణ్ణి విమర్శిస్తే సహించేది లేదు**

**గీకురు రవీందర్, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్**



చిగురుమామిడి (వాయిస్ టుడే): మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజక వర్గానికి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మాజీ శాసన సభ్యులు వొడితెల సతీష్ కుమార్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని, బలహీన వర్గాల నాయకుణ్ణి విమర్శిస్తే చూస్తూ సహించబోమని మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ తీవ్రంగా హెచ్చరించారు. చిగురుమామిడి మండల కేంద్రములో గీకురు రవీందర్ డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి చిటమల్ల రవీందర్ మరియు జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డిలతో కలిసి ఏర్పాటుచేసిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు ఒడితెల సతీష్ కుమార్ రెండు సార్లు శాసనసభ్యులుగా గెలిచి అధికారంలో ఉండి కూడా గౌరవెల్లి రిజర్వాయర్ ప్రాజెక్టును పూర్తి చేయకపోవడం ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. 2014, 2018 లలో ఎన్నికల ప్రచారంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తానే స్వయంగా కుర్చీ వేసుకుని ప్రాజెక్టును పూర్తి చేస్తానని హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచారు. ఇచ్చిన హామీని నెరవేర్చకుండా ప్రాజెక్టుకు ఉన్న ఆటంకాలను తొలగించకుండా పదేళ్లు తాత్సారం చేశారని విమర్శించారు. 2007లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలో 1.43 టీఎంసీలతో శంకుస్థాపన చేసి, 2015లో మాజీ ముఖ్యమంత్రి 8.23 టీఎంసీల సామర్థ్యానికి పెంచుతూ రీడిజైన్ చేశారన్నారు. రీడిజైన్ అనంతరం పర్యావరణ అనుమతులు తీసుకోని పనులు పూర్తి చెయ్యాలని కనీస పరిజ్ఞానం బి ఆర్ ఎస్ నాయకునికి లేకపోవడం శోచనీయం. రిజర్వాయర్ పనులు 95 శాతం పూర్తి చేశామని చెప్పుకునే మాజీ శాసనసభ్యులకు భూ నిర్వాసితులకు పూర్తి పరిహారం చెల్లించి, మేజర్టైన 110 మంది నష్టపరిహారం మరియు 1000 కుటుంబాలకి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకపోవడంతో వారు పర్యావరణ ట్రిబ్యులను ఆశ్రయించిన సంగతి తెలిసి కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. మే 10, 2022 భూ నిర్వాసితులను పోలీసు బలగాలతో కొట్టించి బలవంతంగా ఖాళీ చేయించారు. పరిహారం కోసం ధర్నా చేస్తున్న రైతులపై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టించిన సంగతి మర్చిపోయారా. ప్రాజెక్టు నిర్మాణానికి ఉన్న అన్ని ఆటంకాలు తొలగించి, నష్టపరిహారం ఇప్పించి పనులు పూర్తి చేయించే బాధ్యత మీకు లేదా? అధికారంలో ఉండి, అలసత్యం ప్రదర్శించి ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకపోవడానికి మాజీ శాసనసభ్యులు సతీష్ కుమార్ బాధ్యత వహించాలన్నారు. కాలువల కింద భూసేకరణ చేయకుండా, కాల్వలు తవ్వకుండానే పనులు అడ్డుకుంటున్నారని అధికార పార్టీ నాయకులతో ధర్నాలు చేయించడం సిగ్గుచేటైన విషయం. గౌరవ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గెలిచి సంవత్సరం తిరగకుండానే ప్రాజెక్టు కాల్వ నిర్మాణాలకు, భూసేకరణకు పనులు పూర్తిస్థాయిలో పూర్తి అయ్యేందుకు 437 కోట్ల నిధులు మంజూరు చేయించడం అభివృద్ధి పట్ల తమ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. నియోజకవర్గం నిత్యం పాటుపడుతూ ఇప్పటికే దాదాపు 1000 కోట్లు మంజూరు చేయించిన ఘనత పొన్నం ప్రభాకర్ ది అన్నారు. మాజీ శాసనసభ్యులు వొడితెల సతీష్ కుమార్ తన పదేళ్ల కాలంలో బడుగు బలహీన వర్గాలైన బీసీ ఎస్సీ సామాజిక వర్గాలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కొంతమంది అగ్రకుల భజనపరుల చేతిలో కీలుబొమ్మగా మారి సామాన్య ప్రజలకు దూరమయ్యారన్నారు. మీకు నిజంగానే దళిత బహుజనుల సంక్షేమం పట్ల ఆధరాభిమానాలు ఉంటే ఇప్పటివరకు మీరు ఎంతమంది బలహీన వర్గాల ఇండ్లకు వెళ్లి సందర్శించారో లెక్క చెప్పాలన్నారు. అగ్రకులాలను ఒకరకంగా, బడుగు బలహీన వర్గాలను వివక్షతో ఇంకోరకంగా కపట నీతిని ప్రదర్శించిన మీకు బడుగు బలహీన వర్గాల నాయకుడైన ప్రభాకర్ ను విమర్శించే నైతికహక్కు లేదన్నారు. శాసనసభ్యునికి, మంత్రికి ఉన్న బాధ్యతలు, పాలనా పరిధిలు మాజీ శాసన సభ్యుడు వొడితెల సతీష్ కుమార్ కు తెలియక పోవడం శోచనీయమన్నారు. మేము పొన్నమన్నా, ప్రభాకరన్నా, పొన్నం ప్రభాకరన్నా అని ప్రేమ కొద్ది పిలుస్తామని, దొర అని, సారు అని పిలిచే పెత్తందారి పోకడలు ఉండవన్నారు. పొన్నం ప్రభాకర్ మంత్రిగా వివిధ కార్యక్రమాలతో బిజీగా ఉన్నప్పటికీ నిరంతరం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పూర్తి అవగాహనతో ఉన్నారన్నారు. మీ పదేళ్ల పాలన మంత్రిగారి సంవత్సరపు పాలనలో ఉన్న మార్పును నియోజకవర్గ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారన్నారు. ప్రజా సమస్యలను పది సార్లు చెప్పిన విడిచి పెట్టే మీకు, సమస్య చెప్పగానే పరిష్కారం దిశగా ఆలోచించి అభివృద్ధి కోసం పాటుపడే మంత్రిగారికి నక్కకు నాగలోకంకు ఉన్న తేడా ఉందని గమనించాలన్నారు. నిత్యం నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్న బలహీన వర్గాల నాయకుడు పొన్న ప్రభాకర్ ను ఇకముందు విమర్శిస్తే చూస్తూ ఊరుకోబోమని తీవ్రంగా హెచ్చరించారు. ఈ పత్రిక సమావేశంలో పూల లచ్చిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు, వంగ కనుకయ్య, అందెబోయిన సంపత్ సందె బోయినరాజు, ఎన్నో సంపత్, తాళ్ల పెల్లి సంపత్,బెజ్జంకి అంజయ్య, దులిమిట్ట నరసింహారెడ్డి, గుజ్జుల రాజు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పక్షవాతం మనిషిని కుంగదీసే ప్రమాదకరమైన వ్యాధి: ఎమ్మెల్యే నాయిని

**మెడికవర్ హాస్పిటల్‌లో ఐ.సి.యు అంబులెన్స్ సేవలు ప్రారంభం**

హనుమకొండ, అక్టోబర్ 29 (వాయిస్ టుడే): పక్షవాతం (బ్రెయిన్ స్ట్రోక్) అనేది మనిషిని తెలియకుండానే కుంగదీసే ప్రమాదకరమైన వ్యాధి అని అప్పటి వరకు ఆరోగ్యంగా కనిపించే వ్యక్తిని అకస్మాత్తుగా వికలాంగ మార్చటమే కాక కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉందన్నారు పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి. మంగళవారం వరల్డ్ బ్రెయిన్ స్ట్రోక్ డే సందర్భంగా హంటర్ రోడ్డులోని మెడికవర్ హాస్పిటల్ లో వెంటిలేటర్ తో కూడిన నూతన బ్రెయిన్ స్ట్రోక్ ఐ.సి.యు అంబులెన్సు సేవాలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జెండా ఊపి అంబులెన్స్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెడికవర్ హాస్పిటల్ అత్యాధునిక సాంకేతికతో బ్రెయిన్ స్టోక్ ఐ.సి.యు అంబులెన్స్ సేవలు అందించడం పట్ల యాజమాన్యాన్ని అభినందించారు. మహిళలతో పోల్చితే పురుషుల్లో పక్షవాతం వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని.. మద్యం తాగడం, పొగతాగడం వంటి చెడు అలవాట్లు మరియు దీర్ఘకాలిక వ్యాధులు, మధుమేహం, అధిక రక్తపోటు, స్థూలకాయం వంటి సమస్యల వల్ల పక్షవాతం వచ్చే అవకాశం ఉందన్నారు. కాబట్టి వయసు పెరిగే కొద్దీ తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యంగా బ్రెయిన్ స్ట్రోక్ పట్ల అందరిలో మరింత అవగహన రావడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబేద్కర్ రాజు, NSUI జిల్లా అధ్యక్షులు పల్లకొండ సతీష్,మెడికవర్ వైద్యులు డా.ఓం ప్రకాష్,డా.సంజయ్, డా. తెలుగు రామకృష్ణ, డా. ప్రియాంక, డా. ప్రదీప్, డా. లక్ష్మి దీపక్, డా. నవీశ్వర్, డా నమ్రతా మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేషనల్ ఆయుర్వేదిక్ డే




హన్మకొండ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 29: శ్రీ భగవాన్ ధన్వంతరి జన్మదిన సందర్భంగా నేషనల్ ఆయుర్వేదిక్ డే ను హన్మకొండ లస్కర్ బజార్ లోని డైమండ్ ఫంక్షన్ హాల్ లో ఆయుర్వేదిక్ డాక్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి వరంగల్ హనుమకొండ డిఎంహెచ్ఓలు డాక్టర్ వెంకటరమణ డాక్టర్ లలితాదేవి ముఖ్య అతిథులుగా రావడం జరిగింది. కార్యక్రమం లో డాక్టర్ కే. వెంకటరమణ మాట్లాడుతూ ఆయుర్వేదము భారతదేశంలో పురాతనమైనది ప్రపంచానికి ఆరోగ్యకరమైన విషయాలను వివరించి వివిధ రకాల రోగాలకు తగు చికిత్సలు అందించి ఒక తలమానికంగా నిలిచినదనీ,ఆయుర్వేదిక డాక్టర్లు ప్రజలకు అవగాహన కల్పించి వారిని మన భారత సనాతన వైద్యమార్గంలో జీవించడానికి మార్గాలు వేయాలని తెలిపారు. డాక్టర్ లలితాదేవి మాట్లాడుతూ ఆయుర్వేదము అలోపతి అనే వ్యత్యాసాలు లేకుండా ప్రజలకు నాణ్యమైన ఆరోగ్యకరమైన సేవలందించినప్పుడే మన వైద్య వృత్తికి గౌరవము ప్రజలు వైద్యులను మరో దేవుళ్ళుగా భావిస్తారు కాబట్టి మన వృత్తిని వ్యాపార దృక్పథంతో కాకుండా మానవతా కోణంలో సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేదిక్ అసోసియేషన్ డాక్టర్లు మరియు వరంగల్ హనుమకొండ జిల్లాల ఆయుర్వేదిక్ పల్లె దవాఖాన డాక్టర్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను డాక్టర్ వెంకటరమణ డాక్టర్ లలితాదేవి లను ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటరమణ డాక్టర్ లలితాదేవి డాక్టర్ మల్లు ప్రసాద్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య డాక్టర్ వేణుగోపాల్ డాక్టర్ మోహన్ రావు డాక్టర్ భాస్కర్ నూతన కమిటీ సభ్యులు డాక్టర్ గుండ రవీందర్ డాక్టర్ మైదం రాజు డాక్టర్ పిట్టల సత్యం వరంగల్ హనుమకొండ జిల్లాల పల్లె దవాఖాన డాక్టర్లు మరియు సంబంధిత డాక్టర్లు అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## దీపావళి వేడుకలకు ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయము

**సమస్త భక్తులకు కొంగుబంగారంగా మారిన శ్రీ మహాశక్తి దేవాలయ శ్రీ మహాలక్ష్మి**

**మహిమాన్విత దివ్య క్షేత్రంలో అష్ట ఐశ్వర్య ప్రదాయినిగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారు**



కరీంనగర్ అక్టోబర్ 29(వాయిస్ టుడే)భారతీయ సంస్కృతికి అద్దం పట్టే దీపావళి పండుగ వేడుకల కోసం కరీంనగర్లోని శ్రీ మహాశక్తి ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని త్రికరణ శుద్ధిగా ఆరాధించే భక్తులకు కొంగు బంగారంగా మారింది. విజయాన్ని కోరేవారికి విజయలక్ష్మి గా, విద్యార్థులకు విద్యాలక్ష్మిగా , ఐశ్వర్యాన్ని కోరి ఆరాధించే వారికి ధనలక్ష్మిగా , సమస్త కోరికలు నెరవేర్చే వరలక్ష్మిగా, అష్ట ఐశ్వర్య ప్రదాయినిగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారు ప్రసిద్ధికెక్కింది. శ్రీ శ్రీ శ్రీ విరూపాక్ష హంపి జగద్గురు శంకరాచార్య దివ్య ఆశీస్సులతో శ్రీ మహాశక్తి దేవాలయంలో దీపావళి మహెూత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఆలయనిర్వాకులు తగిన ఏర్పాట్లు చేశారు. మంగళవారం రోజు నుండి దీపావళి మహెూత్సవ వేడుకలు ప్రారంభమైన నేపథ్యంలో దేవాలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలు, పూల అలంకరణతో కనువిందు చేసేలా ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. సాయంత్రం వేళ అమ్మవార్లకు నాణేలతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. 30వ తేదీ ధన త్రయోదశి సందర్భంగా సాయంత్రం 6:30 గంటలకు అమ్మవార్లకు ఫల పంచామృతం, మంగళ ద్రవ్యాభిషేక కార్యక్రమాలు, 31 గురువారం రోజున నరక చతుర్దశి, దీపావళి పండగ సందర్భంగా ఉదయం ఉదయం ఏడు గంటలకు అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ, మహా హారతి , నవంబర్ ఒకటో తేదీ శుక్రవారం రోజున ఉదయం 9 గంటలకు లక్ష్మీ కుబేర హెూమము, పూర్ణాహుతి , తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమాలను చేపట్టనున్నారు. హిందూ సంస్కృతికి అద్దం పట్టే దీపావళి పండుగను ఆశ్వీయుజ బహుళ చతుర్దశి నాడు నరక చతుర్థి గానూ, అమావాస్యను దీపావళి పుణ్యదినంగా జరుపుకుంటున్నామని, ఈ రోజున శ్రీ మహాలక్ష్మి పూజ జరిపి, రాక్షసుల బాధలు తొలగిన ఆనందాన్ని వ్యక్తం చేయడానికి దీపాలంకరణ చేసి బాణాసంచా కాలుస్తున్నామని,సకల సంపదలకు నిలయమైన శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని నిష్టతో పూజించే వారికి సిరి సంపదలు సుఖసంతోషాలు చేకూరుతాయని ఆలయ పండితులు తెలిపారు. దీపావళి పండుగనాడు శ్రీ మహాశక్తి దేవాలయ శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని పూజించి అనుగ్రహం పొందగలరని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.




## పోలీసు అమరవీరుల సంస్మరనార్థం కొవ్వొత్తుల ర్యాలీ కార్యక్రమం

కరీంనగర్ అక్టోబర్ 29(వాయిస్ టుడే)పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా, వారి సంస్మరనార్థం మంగళవారం నాడు అడిషనల్ డీసీపీ ఎ.లక్ష్మినారాయణ చేతుల మీదుగా కొవ్వొత్తుల ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక ఇందిరాచౌక్ (గీతా భవన్ చౌరస్తా) నుండి పోలీసు హెడ్ క్వాటర్స్ నందలి పోలీసు అమరవీరుల విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా వారి త్యాగాలను స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలను నిర్వహించామన్నారు. దానిలో భాగంగా ఈ కార్యక్రమం కూడా నిర్వహించామన్నారు. పోలీస్ అమరవీరులు త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అడిషనల్ డీసీపీ తో పాటు ఏసీపీలు వెంకటరమణ , నరేందర్ , వేణుగోపాల్ , మాధవి , కాశయ్య లతో పాటు అమరవీరుల కుటుంబ సభ్యులు మరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




## కరీంనగర్ ట్రస్మా నగర కమిటీ యాదగిరి శేఖర్ రావుకు సంపూర్ణ మద్దతు

కరీంనగర్ అక్టోబర్ 29(వాయిస్ టుడే)రాష్ట్ర ట్రస్మా మాజీ అధ్యక్షుడు ప్రస్తుత ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావుకు కరీంనగర్ ట్రస్మా నగర కమిటీ తమ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మద్దతు ప్రకటన తో విద్యా రంగంలో విశేష ప్రాధాన్యతను సంతరించుకున్న యాదగిరి శేఖర్ రావుకు బలంగా నిలుస్తుంది. శేఖర్ రావు విజయానికి తమ మద్దతును తెలిపారు. నగర కమిటీ ఈ సందర్భంగా విద్యాసంస్థలకు సందర్శన చేసి, బోధకులు, విద్యార్థి సంఘాల నుండి మొదటి ప్రాధాన్యత ఓటు యాదగిరి శేఖర్ రావుకు వేయాలని విజ్ఞప్తి చేయనున్నారు.నగర కమిటీ నిర్ణయంతో కరీంనగర్ విద్యాసంస్థల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందు ఒక ప్రత్యేక చైతన్యం నెలకొననుంది.కరీంనగర్ ట్రస్మా నగర కమిటీ సమావేశంలో నగర కమిటీ అధ్యక్షుడు రావుల నరేష్, ప్రధాన కార్యదర్శి బొమ్మ శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి బండ శ్రీకాంత్, తదితర సభ్యులు ఎస్. రాజయ్య, గిరి, సంపత్, కిరణ్, రాజేందర్ కూడా ఇందులో హాజరయ్యారు.



## పేదలకు అన్ని విధాలుగా అండగా ప్రజా ప్రభుత్వం

**కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 29: నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలోని రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అన్ని విధాలుగా ఆదుకుంటుందని,వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 47 కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, పెందిటి ఆడపడుచులకు పెళ్లికి అయ్యే ఖర్చును ప్రభుత్వం 1 లక్ష రూపాయలను అందజేస్తుందని తెలిపారు.పేద కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో దోహద పడుతుందన్నారు.త్వరలో లక్ష రూపాయలు తులం బంగారం అందిస్తామని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే ఆడపడుచులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని తెలిపారు.రూపాయి 500 కే గ్యాస్ అందిస్తున్నామన్నారు.ఈ అధికారులు, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం: మాలోజి గోవింద్



ముదిగొండ మండలం అక్టోబర్ 29 వాయిస్ టుడే : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు సందర్భంగా ఖమ్మం రూరల్ పోలీస్ సబ్ డివిజన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని ముదిగొండ సీఐ మురళీ మరియు ఎస్ఐ నరేష్ పిలుపు మేరకు ముదిగొండ మండలం నుంచి వెళ్లి నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ నందు రక్తదానం చేసిన ఖానాపురం మాజీ సర్పంచ్ భర్త మాలోజి గోవింద్ మరియు బొడ్డు సాయి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో బిజీగా ఉండే పోలీసులు సామాజిక సేవలో భాగంగా రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ రక్త దానం చేయడం గొప్ప విషయమని రక్త దానం ప్రాణ దానంతో సమానమని అన్నారు.



## మున్నూరు కాపు సంఘ భవనానికి భూమి పూజ చేసిన కవ్వంపల్లి



ఇల్లంతకుంట :ఇల్లంతకుంట మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణానికి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమి పూజ చేశారు. అనంతరం సంఘం భవన నిర్మాణ స్థలంలో నూతనంగా వేసిన బోర్ ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మున్నూరు కాపు మండల అధ్యక్షులు యాస తిరుపతి, ప్రధాన కార్యదర్శి అవారు బాలయ్య,జిల్లా ఉపాధ్యాక్షులు ఉడుతల వెంకన్న,మున్నూరు కాపు ప్రజాప్రతినిధులు,కులభందవులు తదితరులు పాల్గొన్నారు.



## యాదగిరిగుట్ట పట్టణంలో ఉన్న బ్రిడ్జిని తొలగించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ భారీ ర్యాలీ

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో గాంధీబొమ్మ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు పట్టణం లో ఉన్న బ్రిడ్జిని తొలగించాలని ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కర్రే ప్రవీణ్ మాట్లాడుతూ పట్టణంలో గత ప్రభుత్వం కేవలం కాంట్రాక్టర్ల కోసం ఇష్టానుసారంగా స్థానికులు స్థానికులకు ఉపాధి దూరం చేస్తూ బ్రిడ్జి నిర్మాణం చేసింది అయితే దీనివలన రోడ్డుకి ఇరువైపులా వ్యాపారులు రోడ్డుపైన పాడడమే కాకుండా ఆ చుట్టుపక్కల ఉన్నటువంటి ప్రాంతాలు అభివృద్ధికి దూరంగా ఉంటున్నాయి దీంతోపాటు తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తన మేనిఫెస్టోలో కూడా బ్రిడ్జిని తొలగిస్తానని హామీ ఇచ్చారని, కానీ ఇప్పటివరకు కూడా ఆ యొక్క అంశం పైన ఎలాంటి స్పందన లేదు దీనిని నిరసిస్తూ ఈరోజు స్థానికులతో ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వానికి డబ్బులు లేకుంటే చెప్పండి చందా లు వేసుకొని అయినా తొలగిస్తాం ,ఇకనైనా తొలగించే చర్యలు చేపట్టకుంటే స్థానికంగా ఉన్నటువంటి బాధితులు ప్రజలతో కలిసి ఇల్లు ముట్టడిస్తామని చెప్పి ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అచ్చయ్య స్టేట్ సెల్ నెంబర్ రచ్చ శీను ,మండల అధ్యక్షులు గుంటుపల్లి సత్యం ,పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి ,కార్యదర్శి దొమ్మాట ప్రభాకర్ , బీజే వైఎం పట్టణ అధ్యక్షులు బోడ బుచ్చిబాబు ,బీసీ మూర్చ అధ్యక్షులు మందోజి నరేష్ ,కిసాన్ మోర్చా అధ్యక్షులు సుడుగు రాజిరెడ్డి ,సీనియర్ నాయకులు రంగా సత్యం జవహర్ మిట్ట విరేష్ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రంగ రేఖ హేమలత , వాల్మీకి అజయ్ ,కార్తీక్, సుధగానీ శివ, మెరుగు వెంకటేష్, సాయి, వంశీ, ప్రసాద్,ఆకుల దేవ,కుమార్, గోపి , అబ్బులు,శివాజీ, కొన్నె ప్రశాంత్ నరేష్,విజయ్,మహేష్, శ్రీకాంత్ , మరియు బాధితులు ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలో రోడ్డును పట్టించుకోవాలి అధికారులు



వాయిస్ టుడే అక్టోబర్ 29( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం చుంచనకోట గ్రామంలో ఈ రోడ్డు దాదాపు 30 సంవత్సరాలు ఇదే పరిస్థితి బస్టాండ్ నుండి పాల కేంద్రం ఎస్సీ కాలనీ వీరన్న పేట రోడ్డు ఇదే రోడ్డు వెంబడి నాయకులు హామీలు ఇచ్చుకుంటూ ఎలక్షన్ల ప్రచారం చేసుకుంటూ ఎపిస్తామని చెప్పి మాటలు చెప్పడం జరుగుతుంది కానీ ఇంతవరకు పట్టించుకునే నాథుడే లేడు ఇదే రోడ్డు వెంబడి ఉదయం మూగజీవాలు పోవడం మళ్ళీ సాయంత్రం పూట మట్టి రోడ్డు మీద పోవడం వల్ల విపరీతమైన దుమ్ము ధూళి వీటివల్ల ప్రజలు అనారోగ్యాల గురి అవుతున్నారు వాహనాలు వెళ్ళేటప్పుడు గాని దుమ్ముదులు వేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు ఎన్నిసార్లు అధికారుల దృష్టికి వెళ్లినా కూడా ఏం చేయలేకపోతున్నారు కాబట్టి గ్రామపంచాయతీ అయినా ఈ యొక్క రోడ్డుపై మండల స్థాయి అధికారులపై జిల్లా స్థాయి అధికారుల వైపు యొక్క సమస్యను తీసుకెళ్తారని చుంచనకోట గ్రామపంచాయతి కోరడం జరుగుతుంది.

## శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకున్న యాదాద్రి కలెక్టర్ ఐఏఎస్ ఎం హనుమంతరావు



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని యాదాద్రి జిల్లా నూతన కలెక్టర్ ఐఏఎస్ హనుమంతరావు దర్శించుకున్నారు. ఆలయ ఆచారం ప్రకారం అర్చకులు వేదపండితులు ఈఓ భాస్కరరావు వారిని పూర్ణకుబాబిషేకంతో స్వాగతం పలికారు. టెంకాయ మొక్కులు తీర్చుకున్నారు.ధ్వజ స్థంభం నమస్కరించి. లక్ష్మీ నృసింహ గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు వేదపండితులు వేదమంత్రాలతో కలెక్టర్ ను ఆశీర్వదించారు.ఈఓ భాస్కరరావు స్వామివారి అభిషేక మహా ప్రసాదం లడ్డూను అందజేశారు.

## దీపావళి జ్యోతిని రూపొందించిన రామకోటి రామరాజు

**4 దశాబ్దాల క్రితం వాడిన అరుదైన 20 పైసల నాణాలు**

**ఒకటి దొరుకుడే కష్టం. అలాంటిది 220 నానాలతో దీపావళి జ్యోతి**

**5 అడుగుల పొడువుతో వినూతన ఆలోచనకు రామకోటి రామరాజు శ్రీకారం**



వాయిస్ టుడే అక్టోబర్ 29 ( సిద్దిపేట్ జిల్లా ప్రతినిధి ) హిందువులు పవిత్రంగా జరుపుకునే పండుగలలో దీపావళి ఒకటి. దీపావళి పండుగ సందర్బంగా గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వినూతన ఆలోచనకు శ్రీకారం చుట్టింది. నాలుగు దశబ్దాల క్రితం ఆనాటి అరుదైన 20 పైసలు (1985 నాటి) 220 నానాలు ఉపయోగించి దీపావళి జ్యోతిని 5 అడుగుల పొడవుతో అద్భుతంగా రూపొందించి రామకోటి కార్యాలయంలో మంగళవారం నాడు ఆవిష్కరించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్బంగా మాట్లాడుతూ చీకటిని ప్రాలద్రోలి వెలుగును నింపేదే దీపావళి అన్నారు. 30 సంవత్సరాలనుండి ఎన్నో చిత్రాలను చిత్రించానని వాటికి విభిన్నంగా ఉండాలని మన కంటికి కనిపించని అరుదైన ఆనాటి 20పైసల నాణాలను సేకరించానన్నాడు. వాటిని ఉపయోగించి 5అడుగుల భారీ జ్యోతిని తయారు చేశానన్నాడు. ప్రతి సంవత్సరం వినూతన ఆలోచనకు రామకోటి సంస్థ శ్రీకారం చూడుతుందన్నారు. నరకాసురుణ్ణి సంహారించిన మరుసటిరోజు ప్రజలు ఆనందంతో జరుపుకునే పండుగే దీపావళి అన్నారు. అలాగే లంకలోని రావణుణ్ణి సంహారించిన తర్వాత సీతతో శ్రీరాముడు అయోధ్య చేరిన ఆనందంతో ప్రజలు దీపావళి జరుపుకున్నారని రామాయణం చెపుతుందన్నారు.

## ఎబివిపి ఆద్వర్యంలో రాస్తారోకో,దిష్టిబొమ్మ దహనం

**పెండింగ్‌లో ఉన్న 7500 కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి**




వాయిస్ టుడే అక్టోబర్ 29( సిద్దిపేట జిల్లా ప్రతినిధి) ఎబివిపి సిద్దిపేట శాఖ ఆద్వర్యంలో భారీ ర్యాలీ తో రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ వివేక్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారిన ప్రజల బ్రతుకులు మారడం లేదని గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ మరింత విధ్వంసం చేస్తుందని . స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యవేక్షిస్తున్న విద్యారంగానికి బడ్జెట్ కనీస నిధులు కేటాహించకుండా గతం కంటే తక్కువ (6.5%) కేటాయించడం అంటే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి విద్యారంగంపై ఎంత చిత్తశుద్ధి ఉందో అవగతం అవుతుంది.

పేద, మధ్య తరగతి విద్యార్థుల ఉన్నత చదువు కోసం సంజీవని లాంటి ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఈ ప్రభుత్వం తూట్లుపొడిచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు. గత మూడు సంవత్సరాలుగా దాదాపు రూ.7800 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నా ఈ ప్రభుత్వం ఏమీపట్టనట్లు వ్యవహరిస్తున్న తీరును ఏబీవీపీ తీవ్రంగా పరిగణిస్తున్నాయి. రాష్ట్రంలో స్కాలర్షిప్స్, రీయింబర్స్మెంట్ పై ఆధారపడి దాదాపు 15 లక్షల మందికి పైగా విద్యను అభ్యసిస్తున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్షిప్స్ ఇవ్వకుండా. ఫీజు రీయింబర్స్ చేయకుండా పేద విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టే కుట్ర చేస్తుంది. పేద విద్యార్థులపై ప్రభుత్వ కుట్రలు ఆపి వెంటనే పెండింగ్లో ఉన్న 7500 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్లను విడుదల చేయాలనీ ఏబివిపి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిత్య , పవన్, నగర కార్యదర్శులు పర్శారాం, రాహుల్, ఫణీంద్ర, సంతోష్, జస్వంత్, భాను, రాజు, రాకేష్,గోవర్ధన్ అక్షిత్,సంజయ్, భీమన్న, ప్రణయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇష్టపడి చదువుతూ మంచి ఫలితాలు సాధించాలి

## విద్యార్థులతో ప్రవాస భారతీయులు

( భద్రాచలం, అక్టోబర్ 29 ) విద్యార్థులు చదువులో రాణించి తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని ప్రవాస భారతీయులు విద్యార్థులను కోరారు. మంచి క్రమశిక్షణ తో పాఠశాలకు, గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని అమెరికా లోని డల్లాస్ లో ఉంటున్న ప్రవాస భారతీయులు బత్తుల నరేష్ కుమార్, కొల్లి రాము ఆకాంక్షించారు. వీరిరువురు అశ్వాపురం మండలం మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు సుమారు లక్షన్నర రూపాయల విలువ చేసే ఫర్నిచర్ ను బహుకరించారు. ఈ సందర్భం గా మంగళవారం 10 వ. తరగతి విద్యార్థులు ప్రవాస భారతీయులు వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. అధ్యాపకులు, పాఠశాల ఎస్ఎంసి సభ్యులతో పర్చువల్ మాట్లాడారు. తాము ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోనే తర్ఫీదు పొందిన ఉపాధ్యాయులు ఉంటారని అన్నారు. వారి బోధనను ఏకాగ్రతతో అర్థం చేసుకుంటే సునాయసంగా పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించ వచ్చునని పేర్కొన్నారు. ఇష్టపడి చదువు కుంటే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చుని వారు తెలిపారు.



పాఠశాల అధ్యాపకుల విజ్ఞప్తి మేరకు పాఠశాల కు అవసరమైన ఫర్నీచర్ నరేష్ కుమార్. కొల్లి రాము పాఠశాల సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు బత్తుల కృష్ణ మూర్తి ద్వారా అందజేశారు. పాఠశాల లో కొంత ఫర్నిచర్ అవసరం ఉందనే విషయాన్ని బత్తుల కృష్ణమూర్తి ప్రవాస భారతీయుల దృష్టి కి తీసుకెళ్ళారు. ఇందుకు స్పందించిన వారు సుమారు 1.5 లక్షల రూపాయల విలువైన టేబుల్స్, కుర్చీలు పాఠశాలకు అందజేశారు. అంతేకాక పాఠశాలలోనీ 200 మంది విద్యార్థులకు మరో లక్ష రూపాయలతో యూనిఫామ్ దుస్తులు, షూస్ అందజేస్తామని వారు హామీ ఇచ్చారు. వర్చువల్ గా వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన 10వ తరగతి విద్యార్థులు, అధ్యాపకులు, ఎస్ఎంసి సభ్యులు ప్రవాస భారతీయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు కొండవీటి గోపివర ప్రసాద్, ఉపాధ్యాయులు బత్తుల కృష్ణమూర్తి, జి . వీరభద్రమ్, శ్రీనివాస్, వీరయ్య, శ్రీనివాస రెడ్డి, శ్రీను, చిట్టి బాబు,స్వాతి, అనురాధ, పుష్ప, సారమ్మ, ఉషశ్రీ ఎస్ ఎం సి కమిటి సభ్యులు కమటం వెంకన్న , భద్రాచలం కు చెందిన ప్రముఖులు తాళ్ళపల్లి రమేష్ గౌడ్, ఆకుల సత్యనారాయణ, దంతులూరి రామ రాజు, చారుగుల్ల గిరి, సోముల గిరిప్రసాద్ పాల్గొన్నారు.



## పోతారం(ఎస్)లో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంత్రి పొన్నం

వాయిస్ టుడే ప్రతినిధి(హుస్నాబాద్ నియోజకవర్గం)అక్టోబర్ 29: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పోతారం (ఎస్) లోని ఆర్ కే జిన్నింగ్ మిల్లులో ( మీర్జాపూర్ రోడ్డు )పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినారు. అనంతరం పత్తి తేమ శాతాన్ని పరిశీలించి తూకం వేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ చూసినారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, అధికారులు హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## కోహెడ మండలంలో ఎమ్మెల్సీఅభ్యర్థి రవీందర్ సింగ్ ప్రచారం



వాయిస్ టుడే ప్రతినిధి (హుస్నాబాద్ నియోజకవర్గం)సిద్దిపేట జిల్లా కోహెడ మండలం లో పట్ట బద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్ల భాగంగా ఈరోజు కోహెడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు కోహెడ, ఉన్నత పాఠశాల గుండారెడ్డి పల్లి, ఉన్నత పాఠశాల శ్రీరాముల పల్లి లల్లో ప్రచారం నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ సర్దార్ రవీందర్ సింగ్ పాల్గొన్నారు అతని తో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు మరియు వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు, మరియు శ్రీరాముల పల్లి తాజా మాజీ సర్పంచ్ ముంజ మంజుల శ్రీనివాస్ గౌడ్, బైరినేని సంపత్ రావు, బత్తిని తిరుపతి గౌడ్,ముంజ సాయిరాం గౌడ్ శ్రవణ్ కుమార్, మహేష్ తదితరులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మఖ్తల్ లో కోర్ట్ కు బడ్జెట్ అనుమతుల మంజూరు

### న్యాయ కార్యదర్శికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే



మక్తల్ అక్టోబర్ 29 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా ఏర్పడుతున్న కోర్టుకు ఫైనాన్స్ క్లియరెన్స్ (బడ్జెట్) అనుమతులు మంజూరు చేసిన సందర్భంగా.. న్యాయ కార్యదర్శి రేండ్ల తిరుపతి ని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి.. మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, ధన్యవాదాలు తెలిపారు. తాజాగా జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో నిర్ణయం తీసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సైతం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అతి కీలకమైన బడ్జెట్ అనుమతులు సైతం పొందడంతో ...కోర్ట్ ఏర్పాటు కు అన్ని అడ్డంకులు తొలగినట్లేనని, అతి త్వరలో కోర్టు ఏర్పాటు కాబోతోందని తెలిపారు. ఎమ్మెల్యే తోపాటు... మఖ్తల్ కు చెందిన లాయర్లు సైతం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



మక్తల్ అక్టోబర్ 29 వాయిస్ టుడే ప్రతినిధి: తాజాగా జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో మఖ్తల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల మంజూరుకు నిర్ణయం తీసుకున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కలిసి ధన్యవాదాలు తెలిపారు. త్వరలో మక్తల్ లో150 పడకల ఆసుపత్రి, సమీకృత గురుకుల పాఠశాలలు, డిగ్రీ కళాశాల, మక్తల్ టు నారాయణపేట రోడ్డు విస్తరణ తదితర అంశాలకు సైతం ఫైనాన్స్ క్లియరెన్స్ ఇప్పించాలని ఎమ్మెల్యే కోరగా.. సీఎం రేవంత్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. కోర్ట్ ఏర్పాటు కు ఫైనాన్స్ అనుమతులు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటు, ఇతర అభివృద్ధి పనులను సైతం ప్రస్తావించగా... త్వరలోనే వాటికి సైతం ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉందని చెప్పారు. కేవలం ఏడాది కాలంలోనే మఖ్తల్ లో పలు అభివృద్ధి పనులను మంజూరు చేయించుకున్నామని,గతంలో ఇలాంటి పరిస్థితి లేదని అన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

## మేకపోతుల వెంకటరమణ KGKS రాష్ట్ర అధ్యక్షులు



సూర్యాపేట, అక్టోబర్ 29(వాయిస్ టుడేప్రతినిధి.) కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం ఏర్పడిన టాడి కార్పొరేషన్ కు తగిన నిధులు కేటాయించి ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ అన్నారు. ఈరోజు సూర్యాపేటలో కల్లుగీత కార్మిక సంఘం ఆఫీస్ బ్యానర్ సమావేశం (ఎంవిఎన్) ప్రజా భవనంలో జిల్లా అధ్యక్షులు ఎల్గూరి గోవిందు అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా ఎం వి రమణ హాజరై మాట్లాడారు.

కల్లుగీత వృత్తిలో ప్రమాదాల నివారణకు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. టాడి కార్పొరేషన్ ఉద్దేశం వృత్తిలో ఆధునీకరణ పద్ధతులు తీసుకురావడం, ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం. కానీ నిధుల కేటాయింపు సరిగా లేకపోవడంతో ఆ పని చేయడం లేదన్నారు. రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమం కోసం కేటాయించిన డబ్బులతో హైదరాబాదులోని నెక్లెస్ రోడ్ లో నీరా కేఫ్ నిర్మించారని అన్నారు. ఇది రాష్ట్ర గీత కార్మికులందరి ఆస్తి అన్నారు. ఇది టూరిజం శాఖ ఆధీనంలో ఉండడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే టాడీ కార్పొరేషన్ కు అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోనీ నందనంలో కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి తెచ్చిన యంత్రాలు, కట్టిన భవనం నిరుపయోగంగా ఉంటుందన్నారు. దీనిని వెంటనే పునరుద్ధరించాలని అన్నారు. ప్రతి జిల్లాలో నీరా, తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు పెట్టి యువతీ యువకులకు ఉపాధి కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని వృత్తి చేసే వారందరికీ ప్రమాద నివారణకు సేఫ్టీ కిట్టులు త్వరగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై అవగాహన కల్పించేందుకు కల్లుగీత కార్మిక సంఘం కృషి చేస్తుందన్నారు. డిసెంబర్ లో గీత కార్మికులతో సూర్యాపేట జిల్లా సదస్సు జరుగుతున్నది

ఈ తొమ్మిది నెలల కాలంలో వృత్తిలో ప్రమాదం జరిగిన వారికి ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా డబ్బులు 8 కోట్లు వెంటనే ఇవ్వాలని, 560 జీవో ప్రకారం ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని , కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని తీర్మానించడం జరిగింది. ఈ సమావేశంలో సూర్యపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు జిల్లా ఉపాధ్యక్షులు అబ్బగాని బిక్షం తుమ్మల సైదయ్య గుణగంటి కృష్ణ జిల్లా సహాయ కార్యదర్శి ఉయ్యాల నగేష్ బత్తుల జనార్ధన్ జేరిపోతుల కృష్ణ బట్టిపల్లి నాగ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## లండన్‌లో ఉన్న థేమ్స్ నదిలా మన మూసి నదిని కూడా అభివృద్ధి చేసుకుందాం

### – ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య లండన్ పర్యటనలో భాగంగా ఎన్ ఆర్ ఐ లు మీట్ & గ్రేట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ..కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నారైలు ముఖ్యపాత్ర వహించారన్నారు .రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా వివిధ దేశాల్లో పర్యటించి ముఖ్యమంత్రి మరియు మంత్రివర్గ సభ్యులు అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే రాష్ట్రానికి 40 వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. తెలంగాణలోని యువత ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా సరే ఉద్యోగాలు వ్యాపారాలు చేసుకునే విధంగా వారిని తీర్చిదిద్దడానికి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని స్థాపిస్తున్నామని తెలియజేశారు.మూసీ నది ప్రక్షాళన కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని,హైదరాబాద్ నగరాన్ని ప్రపంచంలో ఉన్న నగరాలతో పోటీపడే విధంగా మూసీ నదిని అభివృద్ధి చేసి పెట్టుబడులు వ్యాపార కార్యక్రమాలు పెంపొందించేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తుందన్నారు.

లండన్ లోని థీమ్స్ నది మరియు దక్షిణ కొరియా రాజధాని సియోల్ లో ఉన్న చుంగెచాన్ నదిల కంటే కూడా గొప్పగా మూసి నదిని ప్రక్షాళన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు వాటి అమలు విధానంలో ఎన్నారైలు కూడా తమ సూచనలను, సలహాలను ఇచ్చి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల నియంత్రణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించింది.

వాటికి సంబంధించిన వ్యవహారంలో భాగస్వామ్యం ఉన్న ఎంతటి పెద్దలపైన రాష్ట్ర ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకుంటుందన్నారు..ఈ సందర్భంగా కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఎన్నారై విభాగం ప్రతినిధులు గంప వేణుగోపాల్, సుధాకర్ గౌడ్, సుబ్బురు శ్రీకాంత్ మరియు ఇతర ఎన్నారై ప్రతినిధులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి సబ్ జడ్జిగా దేవరపల్లి నాగేశ్వరరావు

### భద్రాద్రి బార్ అసోసియేషన్ అభినందన



భద్రాచలం, అక్టోబర్ 29 (వాయిస్ టుడే ). మెట్ పల్లి సబ్ జడ్జి గా భద్రాచలం కు చెందిన దేవరపల్లి నాగేశ్వరరావు నియమితులయ్యారు. భద్రాచలం బార్ అసోసియేషన్ సభ్యుడిగా భద్రాచలం న్యాయస్థానం లో. న్యాయవాది గా నాగేశ్వరరావు తన ప్రాక్టీస్ ప్రారంభించారు. అనంతరం దేవరపల్లి నాగేశ్వరరావు జూనియర్ సివిల్ న్యాయమూర్తి గా సంబంధిత వ్రాత పరీక్ష లో ఎంపికయ్యారు. ఇటీవల సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి సాధించారు. మెట్ పల్లి కోర్టు లో సబ్ జడ్జిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారికి పలువురు న్యాయవాదులు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. నాగేశ్వరరావు భవిష్యత్ లో మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా న్యాయమూర్తిగాను, హైకోర్టు న్యాయమూర్తి గా కూడా పదోన్నతి సాధించాలని పలువురు న్యాయవాదులు తమ అభినందనలు తెలిపారు. భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం, ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి, సీనియర్ న్యాయవాదులు ఎం వి రమణారావు, నండూరి శ్రీనివాసరావు, ఎం వి ప్రసాదరావు, పి వి కృష్ణమాచారి, రావి రామ్మోహన్ రావు, టి. వసంత రావు, టి . చైతన్య, గోడపర్తి నాగరాజు, పలివేల నరసింహారావు, ఎస్. కె అక్తర్, జె సాల్మన్ రాజ్, పడిసిరి శ్రీను, పి. తిరుమల రావు, పాయం రవివర్మ, గౌతమ్, కె నవీన్, దాట్ల సంధ్య, పి. తరుణి, ఎం వి. రమ, సంకా నర్మద, దేవరపల్లి నాగేశ్వరరావు కు ఒక ప్రకటన లో అభినందనలు తెలిపారు.



## సంస్థగత పర్వం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024

చేవెళ్ల..అక్టోబర్ 29(వాయిస్ టుడే) బీజేపీ సభత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శంకరపల్లి మునిసిపల్ పరిధిలో సింగపూర్ లో, మునిసిపల్ అధ్యక్షులు బీర్ల సురేష్ అధ్యక్షతన సభత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి , మాజీ జాతీయ కౌన్సిల్ సభ్యులు L. ప్రభాకర్ రెడ్డి , జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి (మునిసిపల్ సభత్వ నమోదు ఇంచార్జి), జిల్లా సోషల్ మీడియా కో–కన్వీనర్ మధు మోహన్ రెడ్డి గుండ్ర, మునిసిపల్ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాజ్ కుమార్, దయాకర్ రెడ్డి (సభత్వ నమోదు కో–కన్వీనర్), బూత్ అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, శ్రీశైలం, శ్రీకాంత్ రెడ్డి మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన బాలికపై సామూహిక అత్యాచారం

### ముగ్గురు నిందితుల అరెస్టు రిమాండ్ తరలింపు

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 30 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోగిరిజనబాలికపై ముగ్గురు వ్యక్తులు అత్యాచారం చేశారని సోమవారం రాత్రి బాధితురాలి తల్లి దరఖాస్తు ఇవ్వగా వెంటనే ఫోక్సో కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించామని హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్ తెలిపారు. కేసు పరిశోధనలో భాగంగా బాలికను వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి పంపించి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. అత్యాచారానికి పాల్పడ్డ ముగ్గురు నిందితులు హుస్నాబాద్ వాసులు గా గుర్తించామని, పై ముగ్గురు నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్కు పంపించడం జరిగింది అని తెలిపారు. కేసు విచారణ కొనసాగుతుందని పూర్తి వివరాలు విచారణ పూర్తి చేసిన తర్వాత తెలియపరచడం జరుగుతుందని హుస్నాబాద్ ఏసీపి సతీష్ తెలిపారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 30 అక్టోబరు 2024



## నూతన ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్‌కు అంబేద్కర్ పేరు పెట్టాలని వినతి

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 29 2024 (వాయిస్ టుడే) : ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లా కార్యదర్శి సుబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్, ఎన్సిపి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలోని నూతన ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్ కు అంబేద్కర్ పేరు పెట్టాలని బెల్లంపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి, తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ 27-10-2024 ఆదివారం రోజున బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో



బెల్లంపల్లి కూరగాయల మార్కెట్ కు (కాకా) గడ్డం వెంకట స్వామి పేరు పెట్టాలని కౌన్సిల్ తీర్మానించడం బాధాకరమని ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులు మన్ననలు పొందడానికి ఆ పార్టీ నాయకుల పేర్లు పెట్టడం సమంజసం కాదని వ్యక్తుల పేర్లు కాకుండా వ్యవస్థలో మార్పు తెచ్చి దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రపంచ మేధావి, రిజర్వేషన్ల ప్రదాత డా.బి.ఆర్.అంబేద్కర్ పేరు కూరగాయల మార్కెట్ కు పెడితే ఈ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ నాయకులు పార్టీలకతీతంగా ఏకీభవిస్తారు, హర్షిస్తారని అన్నారు. కావున రాజకీయ నాయకుల పేర్లు కాకుండా మహానీయులు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరును నూతన ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్ కు పెట్టాలని, మార్కెట్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) పార్టీ బెల్లంపల్లి పట్టణ, మండల కార్యదర్శులు ఆరెపల్లి రమేష్, ఆరెపల్లి సతీష్ పాల్గొన్నారు..

## స్కూల్లో భారతీయ సంస్కృతి, సాంప్రదాయంపై విద్యార్థులకు అవగాహన సదస్సు



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 29 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో మంగళవారం రోజు భారతీయ సంస్కృతి, సాంప్రదాయ పద్ధతిని వివరించడం జరిగింది. మన భారత దేశంలో 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలను కలిగి ఉంది. అయినప్పటికీ ప్రతి రాష్ట్రంలో సొంత భాష, వివిధ మతాలను అనుసరిస్తారు. రకరకాల ఆహారపు అలవాట్లు, వివిధ రకాల దుస్తులను ధరించడం, నృత్య రూపాలు, కళారూపాలు ఉన్నప్పటికీ భారతదేశంలో ఉన్న భారతీయులందరూ ఒకరికొకరు సంస్కృతులు, సాంప్రదాయాలను గౌరవిస్తూ జీవనం సాగిస్తారు. భారతదేశ సంస్కృతి చాలా గొప్పదని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఈ. రవి ప్రసాద్, ప్రిన్సిపల్ యం.రాజా రమేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వారం రోజులు రైల్వే గేటు బంద్




రామకృష్ణాపూర్ అక్టోబర్ 29 (వాయిస్ టుడే): రామకృష్ణాపూర్ క్యాతనపల్లి మునిసిపాలిటీ పరిధిలోని రైల్వే గేటు 7రోజులు మూసి వేయనున్నట్లు రైల్వే శాఖ అధికారులు తెలిపారు. నవంబర్ 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు గేట్ నంబర్-57 రైల్వే నిర్మాణ పనుల కోసం మూసివేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రయాణికులు రైల్వే శాఖ అధికారులకు సహకరించాలని కోరారు.




## సౌత్ ఇండియాయూనివర్సిటీ కబడ్డీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

### హుస్నాబాద్ నుంచి ఎంపికైన యువ క్రీడాకారులు గడిపే సిద్దు ఎండి అల్ఫాజ్ శ్రీశైలం

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 30 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణ చెందిన ముగ్గురు క్రీడాకారులు సౌత్ ఇండియన్ యూనివర్సిటీ కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 23వ తేదీన కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో జరిగిన కబడ్డి పోటీలలో హుస్నాబాద్కు చెందిన ముగ్గురు క్రీడాకారులు గడిపె సిద్దు, ఎండీ ఆల్ఫాజ్, కోయిలకరి శ్రీశైలంలు చెన్నైలో ఈనెల 30న జరిగే సౌత్ ఇండియా యూనివర్సిటీ టీంకు ఎన్నికైనట్లు కబడ్డీ కోచ్ మడక కృష్ణ తెలిపారు. వీరి ఎంపిక పట్ల రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి మున్సి వల్ చైర్పర్సన్ ఆకుల రజితవెంకన్నలు హర్షం వ్యక్తం చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# పార్టీలకు అతీతంగా రైతులకు అండగా ఉంటాం

**ధాన్యం పత్తి కొనుగోలుకి సంబంధించి ఎక్కడ ఇబ్బంది కలవద్దు**

**కనీస మద్దతు ధర కంటే తక్కువగా అమ్ముకునే పరిస్థితి రావద్దు**

**డిఫాల్ట్ ఉన్న మిల్లర్లకు ధాన్యం కేటాయింపు లేదు**

**పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్**




వాయిస్ టుడే ప్రతి నిధి అక్టోబర్ 30 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటనలో భాగంగా పోతారం (ఎస్) లోని ఆర్ కే జిన్నింగ్ మిల్లు ( మీర్జాపూర్ రోడ్డు ) లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం పత్తి తేమ శాతాన్ని పరిశీలించి తూకం వేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ%ౌ% హుస్నాబాద్ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తరఫున పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభమైందని, కాటన్ కార్పొరేషన్ కేంద్ర ప్రభుత్వం నిర్దేశనలో కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ పర్యవేక్షణ లో దేశ వ్యాప్తంగా కాటన్ కొనుగోలు చేస్తున్నారని అన్నారు. పత్తి మద్దతు ధర పత్తి కొనుగోలు కేంద్రాలు కేంద్ర ప్రభుత్వం పర్యవేక్షణలో ఉంటాయని, మౌలిక వసతుల కల్పన అడ్మినిస్ట్రేషన్ సహకారం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది. కాటన్ కార్పొరేషన్ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు జాప్యం వల్ల రైతులకు నష్టం జరుగుతుందని నా దృష్టికి వచ్చిందని, కేంద్రంలో ఉన్న మన రాష్ట్ర ప్రతినిధులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు విజ్ఞప్తి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 322 పత్తి కొనుగోలు కేంద్రాల్లో వెంటనే పత్తి కొనుగోలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎక్కడ కూడా రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువగా అమ్ముకునే పరిస్థితి రావద్దని, అన్ని రకాల మౌలిక సదుపాయాలు రైతులకు సంబంధించిన పత్తి కొనుగోలు క్రయ విక్రయాలు ఎక్కడ ఇబ్బంది పడకుండా కొనుగోలు కేంద్రాలు పెంచాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పక్షాన రాష్ట్ర మంత్రిగా కేంద్ర ప్రభుత్వానికి కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకి విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ వరకు పత్తి కొనుగోలు కొనసాగుతుంది. రైతులు ఎవరూ తొందరపడి తక్కువ ధరకు అమ్ముకోవద్దన్నారు. పత్తిలో తేమ శాతం 8 లోపు ఉంటే 7500 ధర ఉంటుందని, పత్తి ని సంచులలో నింపుకు రాకుండా ఓపెన్ గా ఆటోలో, ట్రాక్టర్, వ్యాన్ లో తీసుకురావాలని రైతులకు తెలియజేశారు. కనీస తేమ శాతాన్ని పాటించి ఆర్థికంగా ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పొందాలన్నారు. ధాన్యం పత్తి కొనుగోలు కి సంబంధించి ఎక్కడ ఇబ్బంది కలవద్దని అన్ని రకాలుగా పర్యవేక్షణ జరుగుతుందని, హుస్నాబాద్ ప్రాంతంలో అన్ని సెంటర్లలో సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ జిల్లా కలెక్టర్లకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రతిరోజు ఎన్ని కేంద్రాలు ఓపెన్ అయ్యాయి ఎంత కొనుగోలు జరిగింది అనే విషయాలపై మానిటరింగ్ జరుగుతుంది. గ్రామాలలో రైతులకు ఎక్కడ ఇబ్బందులు కలిగిన ప్రభుత్వ అధికారులతో స్థానిక నాయకత్వాలు చర్చించి రైతులకు ఏ ఇబ్బంది కలగకుండా చూసే బాధ్యత మీదే అని తెలిపారు.

వరి ధాన్యాన్ని సంబంధించి ఇప్పటికే కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాయి. కోనుగోలు వేగంగా జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల దగ్గర సేకరించిన వడ్ల పేరు మీద 20 వేల కోట్ల విలువైన ధాన్యం ఇవ్వక డబ్బు కట్టక పెండింగ్ లో ఉంది. ధాన్యం కొనుగోలుపై మిల్లర్ల కేటాయింపు జరగలేదు. జీరో డ్యూ ఉండి ప్రభుత్వానికి మంచిగా చెల్లించిన వారి కేటాయింపు జరుగుతుంది అని తెలిపారు. మిల్లర్ల కేటాయింపు తో పాటు 60-70 శాతం మంచిగా చేసి వారికి 10 శాతం బ్యాంక్ గ్యారెంటీ ఇచ్చి అవకాశం ఇస్తున్నాం అని, డిఫాల్ట్ ఉన్న మిల్లర్లకు ధాన్యం కేటాయింపు చేయడం లేదన్నారు. మిల్లు కేటాయించలేదు అనే పేరు మీద ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆగదని, పార్టీలకు అతీతంగా రైతులకు అండగా ఉంటామన్నారు.

## ఏసీబీ వలలో ప్రభుత్వ ఉద్యోగులు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 28: ఏసీబీకి చిక్కిన కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏవో సయ్యద్ ఖలీలుల్లా, జూనియర్ అసిస్టెంట్ సుధాకర్ 3 లక్షల రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ డిఎస్పి వై.రమేష్.

ఏసీబీ డీఎస్సీ వై రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఏవోగా పనిచేస్తున్న సయ్యద్ ఖలీలుల్లా, జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న సుధాకర్ 3 లక్షల రూపాయల లంచం తీసుకుంటుండగా డైరెక్ట్ గా పట్టుకున్నట్లు తెలిపారు. మెడికల్ కళాశాలలో పనిచేయడానికి ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను ఒక అవుట్సోర్సింగ్ ఏజెన్సీ సప్లై చేసిన నేపథ్యంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగస్తులకు జీతాలు బిల్లు చేయడానికి ఎకౌంట్స్ ఆఫీసర్ సయ్యద్ ఖలీలుల్లా లంచం డిమాండ్ చేశారు. ఆరు నెలలు పనిచేసిన ఉద్యోగస్తులకు కేవలం రెండున్నర నెలలు మాత్రమే జీతాలు చెల్లించారని, 23 మందిని క్వాలిఫైడ్ కాదని తిప్పి పంపడం జరిగిందన్నారు. దీంతో ఔట్సోర్సింగ్ సంస్థ వారు వచ్చి అందరికీ జీతాలు బిల్లులు చేయమని సంప్రదించారు, రిటర్న్ న్ చేసిన ఉద్యోగస్తులను తిరిగి ఉద్యోగం లోకి తీసుకోవడానికి, పే బిల్లులు చేయటానికి 15 లక్షలు రూపాయలు ఎకౌంట్స్ ఆఫీసర్ ఖలీలుల్లా, జూనియర్ అసిస్టెంట్ సుధాకర్ డిమాండ్ చేశారని, మొదటి దఫా 3 లక్షల రూపాయలు ఇవ్వాలని ఒప్పందం కుదరచుకున్నారని వివరించారు.లంచం ఇవ్వడం ఇష్టం లేక సంస్థ వారు ఏసీబీ కి సమాచారం అందించిన నేపథ్యంలో ఔట్ సోర్సింగ్ సంస్థ వారు, ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏవో కు మూడు లక్షల రూపాయలు లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు తెలిపారు. ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా లంచం ఆశించినట్లయితే ఏసీబీకి సమాచారం అందించాలని ఏసీబీ డిఎస్పి రమేష్ కోరారు.




## ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు దీపావళి సంబురాలు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 29 : బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ముందస్తు దీపావళి సంబరాలు నిర్వహించారు. తొలుత దీపాలు వెలిగించి పసుపు, కుంకుమ, పూల తో సంప్రదాయ రీతిలో పూజ నిర్వహించారు. విద్యార్థులందరూ క్రాకర్స్ కాల్చి దీపావళి సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. హెచ్.ఎం, ఎం. జ్యోతిరాణి, ఏం.డి.ఏంసారధ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీచర్లు పద్మ, నీరజా షారోన్,ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, ఏం.డి.ఏం వర్కర్లు సరోజా, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన ఆర్జీయూకేటీ వీసీ



నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 29: ఈరోజు హైదరాబాద్లోని జూబ్లీహిల్స్ సీఎం నివాసంలో ఆర్జీయూకేటీ బాసర వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ గోవర్ధన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అవకాశం కల్పించిన సీఎంని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్జీయూకేటీ బాసర కు ప్రభుత్వము మరియు సీఎం సహాయ సహకారాలు ఉండాలని కోరారు. విశ్వవిద్యాలయం అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపినట్టు వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ తెలిపారు.



## ఐటిడిఎ పీవోనీ కలిసిన ఎంవిఐ

భద్రాచలం, అక్టోబర్ 29 ( వాయిస్ టు డే): భద్రాచలం మోటారు రవాణా శాఖ అధికారి గా నూతనం గా బాధ్యతలు చేపట్టిన సంగం. వెంకట పుల్లయ్య మంగళవారం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఐటిడిఎ లోని పిఓ ఛాంబర్ లో కలిసి మొక్కను బహుకరించారు. ఈ కార్యక్రమం లో , అసిస్టెంట్ ప్రొఫెసర్ వేముల కామేశ్వరరావు, ఇరిగేషన్ డీ ఈ తిరుపతి పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ సాయిబాబా కు మరణం లేదు

**- కొత్తగూడెం ప్రజాసంఘాల ఘననివాళి**




భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : మానవ హక్కుల ఉద్యమకారుడు ప్రముఖ రచయిత విద్యావేత్తగా గుర్తింపు పొందిన ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ సాయిబాబా కన్నుమూసిన సంగతి తెలిసిందే, ఆదివాసీలు అండగా నిలిచినందుకే రాజ్యం కుట్ర పూరితంగా, చాలా పకడ్బందీగ జిఎన్ సాయిబాబాను హత్య గా భావించిందని, ఆయన అనునిత్యం ప్రజల గుండెల్లో చిరకాలం జీవించే ఉంటాడని ప్రజా సంఘాలు,పౌర సంస్థల నాయకులు అన్నారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం స్థానిక ప్రకృతి ఆశ్రమం లో ప్రొఫెసర్ సాయిబాబా సంస్మరణ సభ సి.ఎల్.సీ జిల్లా అధ్యక్షుడు ఎస్ ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో పలువురు వక్తలు ప్రసంగించారు. పూర్తి అంగ వైకల్యంతో కూడా జిఎన్ సాయిబాబా పేద, దళిత, ఆదివాసీ ప్రజల తరఫున రాజీలేని పోరాటం చేయటం వ్యవస్థకే సవాల్ లాంటిదని వారు అభివర్ణించారు. మావోయిస్టులతో సంబంధాలున్నాయనే పేరుతో అక్రమ కేసులు బనాయించి విచారణ పేరుతో సుమారు దశాబ్ద కాలం పాటు నాగపూర్ అండ సెల్ జైలులో నిర్బంధించబడ్డ సాయిబాబా పాలకుల చేతిలో హత్య గావించబడ్డాడని వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. జిఎన్ సాయిబాబా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు నడుంబిగించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముందు జిఎన్ సాయిబాబా మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ ఉపేందర్, ఐలు రాష్ట్ర నేత రమేశ్ కుమార్ మక్కడ్, ఆరోగ్య కార్యకర్త సుగుణారావు, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు, రిటైర్డ్ జీఎం ఎస్వి, టిపిఎఫ్ జిల్లా కన్వీనర్ సంజీవరావు, నాయకులు ఎట్టి ప్రశాంత్, రమటెంకి అశోక్, తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు మల్లెల రామనాథం, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సైదుబాబు, జర్నలిస్టు కొండ జంపన్న, పిడియస్ యు పూర్వ జిల్లా అధ్యక్షులు సురేష్, ప్రస్తుత జిల్లా అధ్యక్షులు ప్రణయ్ కుమార్, మహిలా సంఘాల నాయకులు మంజుల, గీత, బాలకృష్ణ పాల్గొని పాల్గొన్నారు.


# ఐదు నెలల ముందు తన స్వహస్తాలతో ఆర్పి గాజుల స్వర్ణలత రాసిన తీర్మానాన్ని తానే కాదంటున్న వైనం


**తప్పుడు ఆరోపణలు చేస్తున్న శ్రీ సుమన సభ్యులు సుద్దాల పద్మ,అరె సుగుణ**

**కక్షపూరితంగా వ్యవహరిస్తున్న ఆర్పి గాజుల స్వర్ణలత**

**ఆర్పి స్వర్ణలత ఉన్న శివ సాయి సమైక్య గ్రూపు మాకు వద్దు కొన్ని మహిళా సంఘాలు వినతి పత్రం ఇచ్చిన పట్టించుకోని కమిషనర్**

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 30 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు విలేకరుల సమావేశంలో తమ బాధను వెల్లడిస్తూ గత ఐదు నెలల క్రితమే శ్రీ సుమన గ్రూపులో నుండి సంఘా సభ్యు లు బయటికి వెళ్లడానికి ఆర్పి స్వర్ణ లత స్వయానా తన స్వహస్తాలతోటి తీర్మానం రాసి (27/5/2024)5 నెలలు గడిచింది, ఇప్పుడు కావాలనే మమ్మలిని కించపరిచే విధంగా ప్రవర్తిస్తున్నారని సంఘం నుండి వెళ్లిన సభ్యులు మొగిలిపాక సంతోష,మొగిలిపకలక్ష్మి,మోగిలిపాక తార, మొగిలిపాకా అనిత,అనిత సభ్యులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శివ సాయి సమైక్యాలోనీ శ్రీ సుమన గ్రూప్ సంబంధించిన నగదును ప్రతినెల మేము కట్టుకుంటూ వస్తున్నాము కట్టినప్పటికీ మేము కట్టలేదు అంటూ మాపై నిందలు మోపుతున్న ఆర్పి స్వర్ణలత, సుద్దాల పద్మ, అరె సుగుణ మేము కట్టవలసిన మిగతా అమౌంట్ మేము కట్టడానికి గడువు తీసుకున్నము గడువు తీసుకొని సమయం తీరక ముందే కావాలని ఆరోపణలు చేస్తున్నారు, వీరిని కావాలని ఆర్పి స్వర్ణలత రెచ్చగొడుతూ సంఘ సభ్యుల మీదికి గొడవలు చేపిస్తుందని సభ్యులు తెలిపారు, ఊరికే వెళ్లడం లేదు ఆ గ్రూపులో ఉంటే మమ్మల్ని కించ పరిచే విధంగా, చులకనగా మాట్లాడడం ద్వారానే మేము బయటకి వెళ్ళాము ఇప్పుడు మేము బయటికి వెళ్లి కొత్త గ్రూపు తయారు చేసుకుందామంటే మమ్మల్ని కావాలని చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారు, ఇకనైనా మమ్మల్ని ఇబ్బంది చేసే వారిని కమిషనర్ వారిని విచారించాలని అలాగే ఆర్పి స్వర్ణలత కూడా కావాలని ఆరోపణలు చేస్తుంది అయితే సమైక్యల టీఎల్ఎఫ్ సమాఖ్య లో అమౌంట్ మూడు నెలలు కట్టకపోతే తమ యొక్క సమాఖ్య రద్దు చేస్తారు కానీ శివ సాయి సమాఖ్య లో నాలుగు నెలల నుండిఅమౌంట్ కట్టకుండా ఉన్న ఎందుకు ఆ సమైక్య గ్రూపును రద్దు చేయరు అని సభ్యులు ప్రశ్నించడం జరిగింది మరియు మాపై కక్షపూరితంగా ఆర్పీ స్వర్ణలత వ్యవహరిస్తూ మాపై పేపర్ టీవీ మాధ్యమాలలో వార్త ప్రచురిస్తానని మమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తుంది కాబట్టి ఇకనైనా అధికారులు చొరవ తీసుకొని సంఘం యొక్క కార్యకలాపాలపై దృష్టి పెట్టి మమ్మల్ని రక్షించాలని మాపై బురద చల్లకుండాచూడాలని కమిషనర్ వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.


తీర్మానములు


Town Mission Co-Ordinator
Husnabad Municipality



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్సీ యాదవ రెడ్డి

వాయిస్ టుడే అక్టోబర్ 29( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): జగదేవపూర్ గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఇటిక్యాల పీర్లపల్లి జగదేవపూర్ గ్రామాల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో మద్దతు లభిస్తుందని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వడ్లు తీసుకువచ్చి మతద్దర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో , గజ్వేల్ మార్కెట్ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి జగదాపూర్ స్థానిక బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగరాజు, మాజీ సర్పంచులు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పిఎసిఎస్ డైరెక్టర్లు, ఏవో వసంతరావు, మాజీ ప్రజా ప్రతినిధులు, రైతులు, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో ఎఎంసి గోదాములు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

వాయిస్ టుడే ప్రతినిధి(హుస్నాబాద్ నియోజకవర్గం)అక్టోబర్ 29:హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ లోని గోదాంలను జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆకస్మికంగా తనిఖీ చేసి గోదాముల్లో ఏమున్నాయి వివరాలు ఇవ్వాలని ఆదేశించారుహుస్నాబాద్ పట్టణం లోని ఆధునిక వ్యవసాయ మార్కెట్ ను సందర్శించిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంమైన తరువాత లారీలలో ఐకెపి సెంటర్ ల నుండి వరి ధాన్యం గోదాం కు వచ్చిన వెంటనే దిగుమతి చేసుకోవాలని ఎంఎల్ ఎస్ పాయింట్ ఇంచార్జి ఎండీ జైనులోద్దీన్ కి తెలిపారు.ఎఎం సి గోదాములు మొత్తం 6షెడ్ లకు 1షెడ్ మాత్రమే ఖాళీ గా వున్నదని అందులో ధాన్యం బస్తాలు వేస్తున్నారు మిగతా 5షెడ్ లలో ఏమున్నాయో వివరాలు తెలుపాలని ఆదేశించారు. ధాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున గోదాం షెడ్ లను సరిపడే విదంగా ఉంచాలని ఆదేశించారు వాహనాలలో తేమ శాతం సూచించే మిషన్ ల తో ధాన్యం తనిఖీ చేశారు. గోదాం లలో ధాన్యం భద్రపరాచడానికి తగు జాగ్రత్తలు పాటించాలన్నారు కలెక్టర్ తో పాటు ఆర్ డిఓ రామ్మూర్తి, తహసీల్దార్ రవీందర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



## రెండో రోజు జోరుగా కబడ్డీ పోరు

### టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 29: పిఎస్ఆర్ ట్రస్ట్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ నిర్వహణలో అసోసియేషన్ ఆధ్వర్యంలో హోరా హోరీగా సాగుతున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు రెండో రోజు ఘనంగా ముగిసాయి. రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు సోమవారం మొదలై రెండవ రోజు మంగళవారం కూడా చాలా రసవత్తరంగా జరుగుతున్నాయి. ఉమ్మడి 10 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు గట్టి పోటీ ఇస్తూ మంచి ప్రతిభను కనబరుస్తున్నారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు జరగడం వలన స్టేడియం వద్ద పెద్ద ఎత్తున ప్రజలు తిలకిస్తూ ఆనంద కేరింతలతో ఈలలు కేకలు వేస్తూ ఎంజాయ్ చేశారు. రెండవ రోజు జరుగుతున్న మ్యాచ్ లకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుని టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు. మట్టిక్రీడ అయిన కబడ్డీకి గతంలో క్రేజీ ఉండేదని, ఈ ఆటను బాగా ప్రోత్సహించాలని, ప్రభుత్వ పరంగా కబడ్డీని ప్రొత్సహించే విధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అసోసియేషన్ ముందడగు వేసి జిల్లా కేంద్రం కొత్తగూడెంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ చీకటి కార్తీక్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అసోసియేషన్ సభ్యులకు సన్మానం చేశారు. కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రహమాన్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కోరం కనకయ్య, జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ చీకటి కార్తీక్, కోనేరు సత్యనారాయణ, మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, మహిళా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, నాగేంద్ర త్రివేది, తూము చౌదరి, వూకంటి గోపాల్ రావు, జెవిఎస్ చౌదరి, కౌన్సిలర్ లు వై శ్రీనివాస్ రెడ్డి, తలుగు అనిల్, కాంగ్రెస్ ఐఎన్టియూసి రజాక్, పీతాంబరం, చింతలపుడి రాజశేఖర్, పెదబాబు, మహిళా నాయకురాళ్లు వాణిరెడ్డి, హైమావతి, రమాదేవి, రుక్మిణి, శాంతి, స్వాతి రెడ్డి, స్వప్నరెడ్డి, హేమా రెడ్డి పాల్గొన్నారు.



## మాజీ మంత్రి గంగులను పరామర్శించిన మంత్రి పొన్నం

వాయిస్ టుడే ప్రతినిధి(హుస్నాబాద్ నియోజకవర్గం)అక్టోబర్ 29: మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాతృమూర్తి గంగుల నర్సమ్మ ఇటీవల అన్యారోగ్యంతో మృతి చెందడంతో ఈరోజు మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ ,మేడిపల్లి సత్యం లు కరీంనగర్ ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి గంగుల. నర్సమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ను ,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన పాత్రికేయునికి.. ఇజ్రాయిల్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 28: నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలో ప్రజాపక్షం రిపోర్టర్ ఎనుగంటి రామచంద్ర గౌడ్ పనిచేస్తున్నారు. 15 రోజుల క్రితం తన వీధి నిర్వహణలో నిర్మల్ నుండి తిరిగి వస్తుండగా సాయి నగర్ తండా వద్ద బైక్ ప్రమాదం జరగడంతో తలకు బలమైన గాయం అయింది. దీంతో మెరిగైన వైద్యం కోసం నిజాంబాద్ మనోరమ హాస్పిటల్ లో చేర్పించారు. 15 రోజుల నుండి చికిత్స పొందుతున్నాడు మండలంలోని ప్రతి ఒక్కరు ఆప్తులు తోచిన సాయం అందించారు. రామచంద్ర బంధువైనటువంటి కరుణాకర్ గౌడ్ ఇజ్రాయిల్ దేశంలో పనిచేస్తుండడంతో తన వార్త సోషల్ మీడియాలో చూసి అక్కడ ప్రచారం చేయడంతో తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ వాసులు మానవత దృక్పథంతో 2,80000 రూపాలను జమచేసి ఇండియాకి పంపారు. తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షుడు సోమారపు రవి, ఉపాధ్యక్షుడు రాకేష్ లు మంగళవారం మనోరమ హాస్పిటల్లో బాధితుని కలిసి తన భార్య అయిన సింధుకు హాస్పిటల్ ఖర్చులకు ఆర్థిక సాయం అందజేశారు. ఇంతటి మానవత హృదయంతో ఆర్థిక సాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



## హర్షిత కు డాక్టర్ రాజశేఖర్ ఆర్థిక చేయూత

భద్రాచలం, అక్టోబర్ 29 (వాయిస్ టు డే ) మెడిసిన్ లో సీటు సాధించి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థిని హర్షిత కు ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ పిన్నంటి రాజశేఖర్ ఆర్థిక చేయూత అందించారు. మెడిసిన్ లో సీటు సాధించిన హర్షిత హాస్టల్ ఫీజు కట్టలేని పరిస్థితిలో ఉంది. ఈ విషయం తెలుసుకున్న శ్రీ కృష్ణదేవరాయల ట్రస్ట్ చైర్మన్, పిల్లల వైద్యులు డాక్టర్ పిన్నింటి రాజశేఖర్ మంగళవారం హర్షితను సన్మానించారు. మంచిగా చందువుకుని ఉన్నత స్థితి కి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఖర్చుల నిమిత్తం 10,000 రూపాయలు ఆర్థిక సహకారం అందించారు.

## మంచిర్యాల ఆర్డీవో గా బాధ్యతలు స్వీకరించిన జి శ్రీనివాసరావు



మందమర్రి అక్టోబర్ 29 (వాయిస్ టుడే): మంచిర్యాల రాజస్వ మండల అధికారిగా జి.శ్రీనివాసరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

## రేపు ఉభయ జిల్లాల్లో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పర్యటన

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 28: ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పర్యటించనున్నారు. తొలుత మధ్యాహ్నం 3గంటల నుంచి సాయత్రం 4గంటల వరకు నగరంలోని ఎస్ఆర్ గార్డెన్స్ సమీపంలోని నివాసంలో అందుబాటులో ఉంటారు. ప్రజలు, పార్టీ నాయకులు, శ్రేణులను కలుసుకుంటారు. ఆ తర్వాత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బయల్దేరి వెళతారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం లోని ప్రకాశం స్టేడియంలో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపీ హాజరై తిలకిస్తారు.

## ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపిన దుబాయ్ బాధితులు

నిర్మల్ జిల్లా వాయిస్ టూ డే ప్రతినిధి అక్టోబర్ 29: నిర్మల్ జిల్లా సొన్ మండలం గంజాల్ గ్రామానికి చెందిన బోనగిరి గంగాధర్ దుబాయ్ లో పక్షవాతం కారణంగా ఇబ్బందులు ఏదుర్కొనడంతో కుటుంబ సభ్యుడు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి అత్యవసరంగా స్వదేశానికి రప్పించాలని విన్నవించగా, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి, కేంద్ర మంత్రులతో, రాష్ట్ర %చీ=× ఎవశ్రీశ్రీ% అధికారులతో మాట్లాడి సదరు వ్యక్తిని 48 గం.ల భారత్ కు రప్పించి, అత్యవసర చికిత్స నిమిత్తం నిమ్స్ లో అడ్మిట్ చేయించారు. సదరు వ్యక్తితో పాటు లక్ష్మణ్ చందా మండలం బాబాపూర్ గ్రామానికి చెందిన శంకర్ ను సైతం భారత్ కు రప్పించారు. స్వదేశానికి రప్పించుటకు కృషి చేసిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ని వారు - వారి కుటుంబ సభ్యులు కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గంజాల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ నవీన్ ఉప సర్పంచ్ బోనగిరి నడిపి గంగయ్య, చెట్పల్లి నాగరాజు తదితరులు ఉన్నారు పాటు తదితరులు పాల్గొన్నారు.

